PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

శుక్రవారం 13-02-2026 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 164 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

# ఐక్యంగా మరో 15 ఏళ్ల కూటమి కొనసాగాలి

- రాష్ట్ర ప్రగతి కోసం ఐక్యత అవసరం
- ప్రజా మద్దతు మరింత పెరిగింది
- గుజరాత్ తరహాలో సుస్థిర పాలన
- మంత్రులు, ఎమ్మెల్యేలు బాధ్యత తీసుకోవాలి
- కేంద్ర సాయంతోనే ప్రాజెక్టుల పురోగతి
- అర్థవంతమైన చర్చలకు వేదిక కావాలి
- విశాఖ స్టీల్ ప్లాంట్ కు పూర్వవైభవం
- ప్రతి ఒక్కరూ కూటమి ధర్మాన్ని పాటించాలి
- విధ్వంసం నుంచి వికాసం వైపు అడుగులు
- సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట

రాష్ట్రంలో ఐక్యత, బలమైన నాయకత్వంతో మరో 15 ఏళ్ల పాటు కూటమి పాలన కొనసాగాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. అమరావతిలోని అసెంబ్లీ కమిటీ హాలులో నిర్వహించిన ఎన్డీఏ శాసనసభా పక్ష సమావేశంలో ఆయన ప్రసంగించారు. గత 20 నెలల పాలనలో ఎక్కడా విభేదాలు లేకుండా కలిసి పనిచేశామని, ఇదే స్ఫూర్తి భవిష్యత్తులోనూ ఉండాలని తెలిపారు. గుజరాత్ లో బీజేపీ వరుసగా ఐదుసార్లు గెలిచి అభివృద్ధి సాధించినట్లుగానే, ఆంధ్రప్రదేశ్ లోనూ సుస్థిర ప్రభుత్వం ఉండాలన్నారు. ఎన్నికల నాటి కంటే ప్రస్తుతం కూటమికి ప్రజా మద్దతు పెరిగిందని, దీనిని కాపాడుకుంటూ ప్రజల్లోకి వెళ్లాలని దిశానిర్దేశం చేశారు.

2లో..





## మనమెక్కడ చమురు కొనాలో అమెరికా చెబుతోంది: రాహుల్ గాంధీ

దిల్లీ: అమెరికా ప్రభుత్వానికి భారత్ తలొగ్గిందని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇరు దేశాల మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం అమెరికాకు మేలు కలిగించేలా ఉందే తప్ప.. భారత్‌కు దీనివల్ల ఎలాంటి ప్రయోజనమూ లేదన్నారు. కేంద్ర బడ్జెట్‌పై చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ లోక్‌సభలో మాట్లాడారు.

2లో..



## గ్రూప్-1 మూల్యాంకనంలో అక్రమాలు నిగ్గుతేల్చేందుకు సిట్: ఏపీ హైకోర్టు



అమరావతి: ఏపీపీఎస్సీ గ్రూప్-1 మూల్యాంకనంలో అక్రమాలు నిగ్గు తేల్చేందుకు సిట్ ఏర్పాటు చేయాలని ఏపీ హైకోర్టు ఆదేశించింది. అదనపు డీజీ స్థాయి అధికారి సిట్‌కు నేతృత్వం వహించాలని, మార్చి 16వ తేదీలోపు దర్యాప్తు పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని ఉన్నత న్యాయస్థానం నిర్దేశించింది.

## కౌంటింగ్ అధికారులు, సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

– ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్



మేకార్తి దినపత్రిక, ఫిబ్రవరి - 12 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కౌంటింగ్ అధికారులు, సిబ్బంది ర్యాండమైజెషన్ ప్రక్రియ గురువారం పూర్తి చేశారు. జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రక్రియను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పూర్తి చేశారు. కార్యక్రమంలో డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, ఈడీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా కూటమి సుపరిపాలన

- రాష్ట్రాన్ని పునర్నిర్మించే బాధ్యతను ప్రజలే ఇచ్చారు
- ప్రజల ఆరోగ్య భద్రతకు యూనివర్సల్ హెల్త్ పాలసీ
- 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి
- సూపర్ సిక్స్ పథకాలతో సామాన్యులకు భరోసా



ఆంధ్రప్రదేశ్ శాసనసభ, మండలి ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. విభజన సమస్యలు, వారసత్వంగా వచ్చిన ఆర్థిక కష్టనష్టాల మధ్య కూటమి ప్రభుత్వం పాలన ప్రారంభించిందని తెలిపారు. గత పాలకులు వ్యవస్థలను నిర్వీర్యం చేయడం వల్ల అభివృద్ధి ఆగిపోయిందని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిందని పేర్కొన్నారు. 2024లో రాష్ట్రాన్ని పునర్నిర్మించే బాధ్యతను ప్రజలు కూటమికి అప్పగించారని, ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో పాలన సాగుతోందని వివరించారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంతో పది సూత్రాలను నిర్దేశించుకుని ప్రభుత్వం ముందుకు వెళ్తోందని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఏడాదికి రూ.33 వేల కోట్లతో సూపర్ సిక్స్ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు గవర్నర్ తెలిపారు. 63.12 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, 66 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం సాయం అందుతోందన్నారు. స్త్రీశక్తి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం 2.0 కింద 1.08 కోట్ల కుటుంబాలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నట్లు వివరించారు. అన్నదాత సుఖీభవ ద్వారా 46.86 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరుతోందన్నారు.

2లో..

## దమ్ము లేకుంటే జగన్ రాజీనామా చేయాలి

- గవర్నర్ బడ్జెట్ ప్రసంగం అంతా డొల్ల
- కూటమి హామీలు సూపర్ ప్లాఫ్
- అవాస్తవాలతో ప్రజలను మోసం చేస్తున్నారు
- వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం



2లో..

## అడుగడుగునా కాంగ్రెస్ అధికార దుర్వినియోగం: హరీశ్‌రావు



- అధికార దుర్వినియోగం: మున్సిపల్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి నుంచి క్షేత్రస్థాయి నాయకుల వరకు అందరూ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని హరీశ్‌రావు విమర్శించారు.
- నియమావళి ఉల్లంఘన: నామినేషన్ల ప్రక్రియ మొదలుకొని పోలింగ్ వరకు కాంగ్రెస్ శ్రేణులు ఎన్నికల నియమావళిని యథేచ్ఛగా ఉల్లంఘించారని ఆరోపించారు.
- దాడులు మరియు బెదిరింపులు: బీఆర్ఎస్ అభ్యర్థులను బెదిరించడం, వారిపై భౌతిక దాడులకు దిగడం వంటి చర్యలు హేయమైన రాజకీయ సంస్కృతికి నిదర్శనమని మండిపడ్డారు.

2లో..

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే హవా..

### పీపుల్స్ పల్స్ అంచనా

తెలంగాణలో 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో పోలింగ్ ముగిసింది. ఈనెల 13న ఓట్ల లెక్కింపు జరగనుంది. అధికార కాంగ్రెస్ పార్టీ దాదాపు 70 శాతం మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను కైవసం చేసుకోనున్నట్లు 'పీపుల్స్ పల్స్' ఎగ్జిట్ పోల్ సర్వే తెలిపింది. మంచిర్యాల, రామగుండం, నల్గొండ, మహబూబ్‌నగర్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్లలో కాంగ్రెస్ జోరు కొనసాగుతుందని పేర్కొంది. కరీంనగర్, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లను భాజపా కైవసం చేసుకునే అవకాశాలున్నాయని, ఈ రెండు కార్పొరేషన్లలో భాజపా అతిపెద్ద పార్టీగా అవతరించనుందని అంచనా వేసింది.

రాష్ట్రంలోని 68-76 మున్సిపాలిటీలను హస్తం పార్టీ, 29-36 మున్సిపాలిటీలను బీఆర్ఎస్, 3-5 మున్సిపాలిటీలను భాజపా, 0-1 ఎంఐఎం గెలుచుకునే అవకాశం ఉందని తెలిపింది.




2లో..

# సంపాదకీయం

## మృగ్యమైన మావలంకర్ వారసత్వం

'లోక్‌సభ తొలి స్పీకర్ జీవీ మావలంకర్, రెండవ స్పీకర్ అనంతశయనం అయ్యంగార్, రాజ్యసభ తొలి చైర్మన్, ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పార్లమెంటరీ సంస్థల పనితీరుపై గొప్ప ప్రభావాన్ని చూపారు. నిబంధనలు, విధానాలు, సంప్రదాయాలు, పద్ధతులను రూపొందించడంలో వారు హుందాగా, నిష్పాక్షికంగా వ్యవహరించేవారు. రాజ్యసభలో జనసంఘ్ కు ప్రాతినిధ్యం ఉండకపోయినా నేను అతిథుల గ్యాలరీల నుంచి అక్కడి చర్చలను తిలకించేవాడిని. ప్రశ్నోత్తరాల సమయం, వాయిదా తీర్మానాలు, బిల్లులు, తీర్మానాలు, స్థాయీ సంఘాలు, సావధాన నోటీసులు, సభ్యుల హక్కులు మొదలైన వాటన్నింటి గురించి నేర్చుకునే అవకాశం నాకు వారి వల్లే లభించింది. ప్రతిపక్ష బెంచీల్లో కూర్చున్న హేమాహేమీలు కూడా అధికార పక్షం వైపు కూర్చున్న సభ్యులతో సమానంగా అనర్గళంగా మాట్లాడేవారు. ప్రతిపక్షాల హక్కులకు సంరక్షకుడుగా స్పీకర్ నిజాయితీతో వ్యవహరించేవారు. ఈ ఉత్తమ సంప్రదాయాల వల్లే భారత దేశ ప్రజాస్వామ్యం పరీక్షలకు తట్టుకుని నిలబడింది. అంతర్జాతీయంగా తన ప్రతిష్ఠను నిలబెట్టుకుంది' -- ఈ మాటలు ఎవరివో కాదు, భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకుల్లో ఒకరైన లాల్‌కృష్ణ ఆడ్వాణీవి. తన ఆత్మకథ ' నా దేశం నా జీవితం' లో ఒకప్పటి పార్లమెంటరీ ప్రమాణాల గురించి ఆడ్వాణీ వివరంగా రాశారు.ఏ ప్రమాణాలైనా వ్యక్తులు నిలబెడితేనే సుస్థిరంగా ఉంటాయి. వ్యక్తులు తమ ప్రయోజనాలకోసం ప్రమాణాలను పణంగా పెడితే ఉదాహరణగా చెప్పుకోవడానికి ఏ ప్రమాణాలూ నిలువవు. సమాజంలో దిగజారుతున్న విలువలు పార్లమెంటరీ చర్చలను ప్రభావితం చేస్తే మన ప్రజాస్వామ్య పతనం ఎలా ఉంటుందో చెప్పేందుకు నేడు చట్టసభలు సాగుతున్న తీరే నిదర్శనం. 'మీరు మాకు మార్గనిర్దేశనం చేయండి, మేము దారి తప్పితే అవసరమైతే మాకు బుద్ధి చెప్పండి. మా ప్రవర్తనను సరిదిద్దండి' అని తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ లోక్‌సభ తొలి స్పీకర్ గణేశ్ వాసుదేవ్ మావలంకర్ ను అభ్యర్థించారు. ఎప్పుడైనా తీవ్ర విభేదాలు నెలకొన్నప్పుడు ప్రధానమంత్రి, స్పీకర్, కార్యదర్శి కలసికట్టుగా సంప్రదించుకుని సమస్యను పరిష్కరించేవారు. ఒక రోజు సభలోనే మావలంకర్, నెహ్రూ మధ్య వాగ్వివాదం జరిగింది. నిబంధనలకు విరుద్ధంగా ఒకే రోజు రెండోసారి ప్రకటన చేయాలని నెహ్రూ సంకల్పించారు. అయితే అలా మాట్లాడడం నిబంధనల ప్రకారం కుదరదని మావలంకర్ స్పష్టం చేశారు. నెహ్రూ సరేనంటూ వెనక్కు తగ్గారు. ఆర్డినెన్స్ లను మావలంకర్ తీవ్రంగా వ్యతిరేకించేవారు. అరుదైన పరిస్థితుల్లో మినహా ఆర్డినెన్సులు జారీ చేయవద్దని స్పష్టంగా చెప్పేవారు. ఈ విషయమై ప్రధానికి లేఖ రాసేవారు. న్యాయపరమైన సందేహం వస్తే స్వయంగా అటార్నీ జనరల్ ను సంప్రదించేవారు. స్పీకర్ న్యాయమూర్తిగా వ్యవహరించాలని మావలంకర్ చెప్పేవారు. నెహ్రూ కూడా మావలంకర్ కు సమున్నత గౌరవం ఇచ్చేవారు. పార్లమెంటరీ కమిటీల్లో తమ నిర్ణయాలను శల్యపరీక్ష చేస్తున్నారని అధికారులు నెహ్రూకు ఫిర్యాదు చేసినప్పుడు దాని గురించి మాట్లాడడం తన పరిధిలో లేదని, స్పీకర్ నే సంప్రదించమని సలహా ఇచ్చేవారు. అనేక విషయాలకు సంబంధించి మావలంకర్ రూపొందించిన నియమ నిబంధనలే ఇప్పటికీ ఉన్నాయి. ' పాలక, ప్రతిపక్షాల మధ్య సరైన సమతుల్యత ఉండేలా చేస్తూ, సభను

# ఐక్యంగా మరో 15 ఏళ్లు కూటమి కొనసాగాలి

మొదటిపేజీ తరువాయి

**కూటమి ధర్మం, నిబద్ధత**

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని ప్రగతి పథంలోకి తీసుకువస్తున్నామని తెలిపారు. కూటమి పార్టీల మధ్య ఏవైనా భిన్నాభిప్రాయాలు ఉంటే అంతర్గతంగా పరిష్కరించుకోవాలని, ప్రతి ఒక్కరూ కూటమి ధర్మానికి కట్టుబడి ఉండాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు, మంత్రులు భాగస్వామ్యం పంచుకోవాలని కోరారు.

**అసెంబ్లీ నిర్వహణ, బాధ్యత**

శాసనసభ సమావేశాలను సభ్యులు సీరియస్ గా తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. సభలో ప్రజలకు ఉపయోగపడే అంశాలపై అర్థవంతమైన చర్చలు జరగాలన్నారు. ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు సభ్యులందరూ సభలో ఉండాలని, ప్రజల ఆమోదయోగ్యంగా చర్చలు సాగాలని పేర్కొన్నారు. విప్ లు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, సభ్యుల ప్రసంగాలు, మంత్రుల సమాధానాలు సక్రమంగా ఉండేలా చూడాలన్నారు.

**కేంద్ర సాయం, కీలక ప్రాజెక్టులు**

రాష్ట్రం ఆర్థిక కష్టాల్లో ఉన్నప్పటికీ కేంద్రం అందిస్తున్న సహకారం వల్లనే అనేక పథకాలు అమలు చేస్తున్నామని చంద్రబాబు తెలిపారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు కేంద్ర నిధులు వెన్నుముకగా నిలిచాయన్నారు.



2027 జూన్ నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను నిలబెట్టేందుకు కేంద్రం తన విధానాలను మార్చుకుని మరీ సాయం చేసిందని, ఫలితంగా ప్లాంట్ లాభాల బాట పట్టిందని వివరించారు.

**గత ప్రభుత్వ అరాచకాలపై విమర్శ**

వైసీపీ హయాంలో జరిగిన అరాచకాలను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. పవన్ కల్యాణ్ పర్యటనలను అడ్డుకోవడం, ప్రతిపక్ష నేతలను ఇబ్బందులకు గురి చేయడం వంటి చర్యలను ఎండగట్టారు. అనేక సవాళ్లను ఎదుర్కొని కూటమి ఐక్యంగా నిలబడిందని, నేడు విమర్శలు చేస్తున్న వారు తమ పాత అరాచకాలను విస్మరిస్తున్నారని మండిపడ్డారు.

**20 నెలల పాలనలో విజయాలు**

ప్రభుత్వం అమలు చేస్తున్న 60 రకాల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరించారు. తల్లికి వందనం కింద రూ.10,090 కోట్లు, ఉచిత బస్సు ప్రయాణాల కోసం రూ.1,532 కోట్లు, దీపం-2 పథకం ద్వారా ఉచిత సిలిండర్ల పంపిణీకి రూ.2,891 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు.



ఎన్టీఆర్ భరోసా కింద దేశంలోనే అత్యధికంగా 63 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని, ఇప్పటివరకు రూ.58,654 కోట్లు వెచ్చించామని వెల్లడించారు.

**రైతు, సామాజిక సంక్షేమం**

అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు రూ.6,310 కోట్లు, మత్స్యకార భరోసా, చేనేతలకు ఉచిత విద్యుత్ వంటి పథకాలతో అన్ని వర్గాలను ఆదుకుంటున్నామని తెలిపారు. అన్నా క్యాంటీన్ల ద్వారా 7.50 కోట్ల భోజనాలు అందించామని, ఎస్సీ వర్గీకరణ ద్వారా సామాజిక న్యాయం చేకూర్చామని వివరించారు. అర్చకులు, నాయీ బ్రాహ్మణులు, జూనియర్ లాయర్లకు గౌరవ వేతనాలు పెంచినట్లు పేర్కొన్నారు.

**ఉద్యోగాల భర్తీ, మౌలిక వసతులు**

మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టులు, 5,757 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ ప్రక్రియ చేపట్టినట్లు సీఎం తెలిపారు. పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.4,000 కోట్లతో రహదారుల నిర్మాణం, మరమ్మతులు చేపడుతున్నామని వివరించారు.

**పారిశ్రామికాభివృద్ధి, పెట్టుబడులు**

విశాఖలో సీఐఐ సమ్మిట్ ద్వారా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.13 లక్షల ఉద్యోగాలకు అవకాశం ఏర్పడిందని తెలిపారు. గూగుల్ ఎఐ డేటా సెంటర్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థల రాకతో ఐటీ రంగం పుంజుకుందన్నారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.

**జల భద్రత, విద్యుత్ రంగం**

సాగునీటి ప్రాజెక్టులకు రూ.23,793 కోట్లు ఖర్చు చేశామని, హంద్రీనీవా పనులు పూర్తి చేసి సీమకు 43 టీఎంసీల నీటిని తరలించామని తెలిపారు. విద్యుత్ చార్జీలు పెంచకుండా ట్రూ అప్ భారాలను ప్రభుత్వం భరిస్తోందని పేర్కొన్నారు. ఉచిత ఇసుక విధానం, పేదల గృహనిర్మాణ పథకాలతో సామాన్యులకు మేలు చేస్తున్నామని వివరించారు.

**సుపరిపాలన, సాంకేతికత**

వాట్సప్ గవర్నెన్స్, మన మిత్ర సేవల ద్వారా వేగవంతమైన పాలన అందిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. గంజాయి, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ఈగల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశామన్నారు. 20 నెలల కాలంలో రాష్ట్ర ఆర్థిక వృద్ధి 11.28 శాతంగా నమోదైందని, ఈ ప్రగతిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలపై ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు.

## మనమెక్కడ చమురు కొనాలో అమెరికా చెబుతోంది: రాహుల్ గాంధీ

మొదటిపేజీ తరువాయి

తన ప్రసంగంలో వాణిజ్య ఒప్పందంతో పాటు ఏఐ ప్రభావం వంటి అంశాల గురించి ప్రస్తావించారు. ప్రపంచంలో మారుతున్న పరిణామాలకు అనుగుణంగా బడ్జెట్ ఏమాత్రం ప్రతిబింబించలేదన్నారు.

"ప్రపంచమంతా ఏఐ యుగంలోకి వెళ్తోందని చెబుతున్నారు. దీనివల్ల భారతీయ ఐటీ కంపెనీలు నష్టపోయే ప్రమాదం ఉంది. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల ఉద్యోగాలకు ప్రమాదం ఉంది. మన దేశానికి ప్రతిభావంతులైన యువతరం పెద్ద ఆస్తి. ఏఐకి ఇంధనమే డేటా.. డేటా లేకుండా ఏఐ ఏమీ చేయలేదు. అమెరికా సూపర్ పవర్‌గా కొనసాగాలంటే భారత్ డేటానే కీలకం. గతంలో అధిక జనాభాను సమస్యగా భావించేవారు.. కానీ జనాభా మనకు అతిపెద్ద ఆస్తి. కానీ మన డేటాను రక్షించుకునేందుకు ఇండియా చర్యలు తీసుకోలేదు. అమెరికా కంపెనీల కోసం ట్యాక్స్ హాలిడే ప్రకటించింది" అని రాహుల్ గాంధీ అన్నారు.

**ఒప్పందంతో అమెరికాకే మేలు**

"మన దేశం ఏ దేశాల నుంచి చమురు కొనుగోలు చేయాలో అమెరికా చెబుతోంది. వాళ్లు చెప్పినట్లు చేయకపోతే 50 శాతం టారిఫ్‌లు వేస్తామని బెదిరిస్తున్నారు. అమెరికా డిమాండ్లకు తలొగ్గి కీలక వ్యవసాయ ఉత్పత్తులకు భారత్ ద్వారాలు తెరిచింది. గతంలో భారత ఉత్పత్తులపై ఒకప్పుడు కేవలం 3 శాతం పన్ను ఉండేది. ఇప్పుడు అది 18 శాతానికి చేరింది. అమెరికా దిగుమతులను 46 బిలియన్ డాలర్ల నుంచి 100 బిలియన్ డాలర్లకు పెంచేశారు. భారత్‌కు ఈ ఒప్పందం ఎలాంటి భరోసా ఇవ్వడం లేదు. డాలర్‌ను రక్షించుకునేందుకు ఈ ఒప్పందం దోహదపడుతోంది. " అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

**రాహుల్ ప్రసంగంపై రగడ**

బడ్జెట్‌పై ప్రసంగం సందర్భంగా రాహుల్ గాంధీ ఎప్‌స్టీన్ ఫైల్స్ గురించి ప్రస్తావన తీసుకురాగా.. స్పీకర్ స్థానంలో ఉన్న జగదాంబికా పాల్ అభ్యంతరం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా అదానీ, అనిల్ అంబానీ, హర్దీప్‌సింగ్ పూరీ పేర్లను ప్రస్తావించడంపై రవిశంకర్ ప్రసాద్ పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తారు. దీంతో రాహుల్ గాంధీ వ్యాఖ్యలను రికార్డులను తొలగించాలని స్పీకర్ ఆదేశించారు. బడ్జెట్ గురించి మాత్రమే మాట్లాడాలని స్పీకర్ సూచించారు. పలుమార్లు రాహుల్ గాంధీ మాట్లాడేందుకు ప్రయత్నించగా.. అధికారపక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అమెరికాకు తలొగ్గి డేటాను, వ్యవసాయాన్ని, ఇంధన రంగాన్ని అమ్మకానికి పెట్టారంటూ రాహుల్ గాంధీ వ్యాఖ్యానించి తన ప్రసంగాన్ని ముగించారు.

## స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా కూటమి సుపరిపాలన

మొదటిపేజీ తరువాయి

మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ పూర్తి చేశామన్నారు.

యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి రూ.2.5 లక్షల వరకు, పేద కుటుంబాలకు రూ.25 లక్షల వరకు ఉచిత బీమా కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని గవర్నర్ వెల్లడించారు. 113 నియోజకవర్గాల్లో అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేశామని, త్వరలో గ్రామీణ ప్రాంతాలకూ విస్తరిస్తామన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చేందుకు శిక్షణ ఇస్తున్నామని, ఎస్సీ వర్గీకరణ ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేశామని తెలిపారు.

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పోలవరం వెన్నెముక అని, 2027 జూన్ నాటికి దానిని పూర్తి చేస్తామని గవర్నర్ ధీమా వ్యక్తం చేశారు. అమరావతి పునర్నిర్మాణం వేగంగా సాగుతోందని,





దీనికి కేంద్రం చట్టబద్ధత కల్పిస్తోందని తెలిపారు. సీఐఐ సదస్సు ద్వారా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయని పేర్కొన్నారు. వినియోగదారులపై భారం పడకుండా రూ.4,498 కోట్ల విద్యుత్ ట్రూ అప్ భారాన్ని ప్రభుత్వమే భరిస్తోందన్నారు. 2025-26 అంచనాల ప్రకారం రాష్ట్ర జీఎస్డీపీ రూ.17.62 లక్షల కోట్లకు చేరిందని, సుపరిపాలన ద్వారా హ్యాపీ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే హవా..

మొదటిపేజీ తరువాయి

8-14 మున్సిపాలిటీల్లో 'నువ్వా నేనా?' అన్నట్టు పోటీ ఉందని పేర్కొంది. మొత్తం 116 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్‌కు 36 శాతం, బీఆర్‌ఎస్‌కు 29.7 శాతం, భాజపాకు 19.3 శాతం, ఎంఐఎంకు 2 శాతం ఓట్లు వచ్చే అవకాశాలు ఉన్నాయని వివరించింది.కాంగ్రెస్ పార్టీ 1210-1290 వార్డుల్లో, బీఆర్ఎస్ 860-930, భాజపా 250-270, ఎంఐఎం 35-44, సీపీఐ 12-17, సీపీఎం 10-14, ఇతరులు 90-110 వార్డులు గెలుచుకునే అవకాశముందని పీపుల్స్ పల్స్ సర్వే తెలిపింది. నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్లలో ఎంఐఎం కింగ్ మేకర్ కానుంది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ ఒక్క మున్సిపల్ కార్పొరేషన్ కూడా గెలిచే అవకాశాలు లేవు.

**కార్పొరేషన్ల వారీగా అంచనాలు..**

రామగుండం: కాంగ్రెస్ 30-34, బీఆర్ఎస్ 16-20, భాజపా 3-6, ఇతరులు 4-7 డివిజన్లు

మంచిర్యాల: కాంగ్రెస్ 39-43, బీఆర్ఎస్ 8-12, భాజపా 6-9, ఇతరులు 1-2

కొత్తగూడెం: కాంగ్రెస్ 28-34, బీఆర్ఎస్ 7-9, సీపీఐ 14-16, ఇతరులు 2-4

మహబూబ్‌నగర్: కాంగ్రెస్ 26-30, బీఆర్ఎస్ 18-22, భాజపా 6-8, ఎంఐఎం 2-4, ఇతరులు 0-1

నల్గొండ: కాంగ్రెస్ 21-26, బీఆర్ఎస్ 8-12, భాజపా 6-10, ఎంఐఎం 2-4, ఇతరులు 1-2

నిజామాబాద్: కాంగ్రెస్ 10-16, బీఆర్ఎస్ 2-4, భాజపా 26-31, ఎంఐఎం 8-12, ఇతరులు 1-2

కరీంనగర్: కాంగ్రెస్ 14-16, బీఆర్ఎస్ 10-12, భాజపా 24-29, ఎంఐఎం 6-9, ఇతరులు 1-3

## ఓటేసిన పలువురు ప్రముఖులు

మొదటిపేజీ తరువాయి

కరీంనగర్ పట్టణంలో ఓటేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్.. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనే ఆయుధాన్ని కుటుంబ సభ్యులతో కలిసి వినియోగించుకోవాలని బండి సంజయ్ కోరారు. మంచిర్యాలలోని హైటెక్‌సిటీలో 227వ నంబర్ పోలింగ్ బూత్‌లో మంత్రి వివేక్ వెంకటస్వామి ఓటు వేశారు. కామారెడ్డి పట్టణంలోని 151 పోలింగ్ బూత్ లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపి ధర్మపురి అర్వింద్ తదితరులు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకున్నరు. రాష్ట్రంలోని ఏడు కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు జరుగుతున్న ఈ పోలింగ్ సాయంత్రం 5 గంటలకు ముగిసింది.

## గ్రూప్-1 మూల్యాంకనంలో అక్రమాలు నిగ్గుతేల్చేందుకు సిట్: ఏపీ హైకోర్టు

మొదటిపేజీ తరువాయి

కేసు దర్యాప్తులో రాష్ట్రం వెలుపలి ఫోరెన్సిక్ నిపుణుల సాయం తీసుకోవాలని సూచించింది. ఎంపికైన అభ్యర్థుల జవాబుపత్రాలు భద్రంగా ఉన్నాయో, లేదో నిర్ధారించాలని స్పష్టం చేసింది. జవాబు పత్రాలు తారుమారు చేశారా? అనే అంశాన్నీ ఫోరెన్సిక్ నిపుణులతో నిర్ధారించాలని ఆదేశించింది.

## అడుగడుగునా కాంగ్రెస్ అధికార దుర్వినియోగం: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి




హైదరాబాద్: మున్సిపల్ ఎన్నికల్లో.. ముఖ్యమంత్రి మొదలు మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులు అడుగడుగునా అధికార దుర్వినియోగానికి, ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు పాల్పడటం దుర్మార్గమని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. నామినేషన్ల దాఖలు మొదలు పోలింగ్ వరకూ కాంగ్రెస్ అనేక అరాచకాలకు పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆక్షేపించారు. బీఆర్ఎస్ అభ్యర్థులను బెదిరించడం, వారిపై భౌతిక దాడులకు తెగబడటం హేయమైన రాజకీయ సంస్కృతికి నిదర్శనమని విమర్శించారు.చట్టాన్ని లెక్కచేయకుండా అధికార పార్టీ నాయకుల అడుగులకు మడుగులొత్తిన కొందరు పోలీసుల తీరు గర్హనీయమని ఖండించారు. ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్ ఇలాంటి నీచ రాజకీయాలకు తెగబడటం ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమేనని అన్నారు. కాంగ్రెస్ కుట్రలు, కుతంత్రాలు, డబ్బు సంచులు, దుష్ట పన్నాగాలు ప్రజల తీర్పును ఏమాత్రం ప్రభావితం చేయలేవని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అధికార పార్టీ అకృత్యాలకు అదరకుండా, బెదరకుండా బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం చివరి వరకు కృషి చేసిన పార్టీ శ్రేణులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్‌పై విశ్వాసంతో ఓటు వేసిన ప్రతి ఓటరుకు ధన్యవాదాలు చెప్పారు.

## దమ్ము లేకుంటే జగన్ రాజీనామా చేయాలి

మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర గవర్నర్ బడ్జెట్ ప్రసంగం అంతా అవాస్తవాలని, రాష్ట్ర అభివృద్ధిపై ప్రభుత్వానికి దశ, దిశ లేవని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శించారు. కూటమి ప్రభుత్వం 19 నెలల వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే గవర్నర్ తో అబద్ధాలు చెప్పించిందని మండిపడ్డారు. సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాఫ్ అయ్యాయని, నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి వంటి పథకాలకు దిక్కులేదని ధ్వజమెత్తారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పేరుతో లక్షలాది మందికి టోకరా వేశారని, మెగా డీఎస్సీని దగా డీఎస్సీగా మార్చారని ఆరోపించారు.

పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వం చెబుతున్నవన్నీ అభూత కల్పనలని షర్మిల పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారని, పోలవరం ఎత్తు తగ్గించి రాష్ట్ర జీవనాడిని దెబ్బతీశారని విమర్శించారు. విద్యుత్ భారం మోపి మళ్ళీ తగ్గించామని చెప్పడం సిగ్గుచేటన్నారు. ఉపాధి హామీ పథకాన్ని కాదని కొత్త పథకాలతో గొప్పలు చెప్పుకోవడం మూర్ఖత్వమన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను నిలదీయకుండా ప్రతిపక్ష హోదా కోసం వైసీపీ సభకు వెళ్లకపోవడం దారుణమన్నారు. ప్రజల కోసం పోరాడే ధైర్యం లేకుంటే జగన్ తన ఎమ్మెల్యేలతో కలిసి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను త్రిప్పి కొట్టండి.

- ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె అశోక్.
- చేర్యాలలో సార్వత్రిక సమ్మె ఏఐటీయూసీ నిరసన.



మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 12 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను త్రిప్పి కొట్టాలని ఏఐటీయూసీ (బీఓసీ) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె అశోక్ పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం మండలంలోని గుర్జకుంట క్రాస్ కొమురవేల్లి కమాన్ వద్ద జాతీయ రహదారిపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన 12 సంవత్సరాల కాలంలో కష్టజీవులు కార్మిక వర్గాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మిక వర్గం పోరాటం చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను చట్ట సవరణ పేరుతో సవరించి కార్మిక వర్గానికి రావలసిన హక్కులను కాలరాస్తుందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం కింద 26 వేలు ఇవ్వాలని, కాంటాక్ట్ ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న కార్మికులను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలని, అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికులను సంఘటితం చేయడం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రమాద బీమా ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. చట్టాల సవరణ ద్వారా కార్మికులకు వచ్చే సౌకర్యాలు సర్వం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసి, 44 కార్మిక చట్టాలను అమలుపరచాలని డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెంచి పేదల నడ్డి విరుస్తున్నారని, రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి రైతాంగాన్ని కార్మిక వర్గాన్ని నట్టేట ముంచారని మండిపడ్డారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా 4కోట్ల మంది కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తమ వైఖరి మార్చుకోకుంటే దేశవ్యాప్తంగా కార్మిక ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఈరి భూమయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కుడిక్యాల బాల్ మోహన్,సీపీఐ డివిజన్ నాయకుడు వలబోజు నర్సింహా చారి, సిపిఐ మండల కోశాధికారి నంగి కనకయ్య, ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు గూడెపు సుదర్శన్, మహిళా సమాఖ్య మండల నాయకురాలు సుంకోజు రజిత, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకుడు బియ్య బాలరాజు, హమాలీ వర్కర్ యూనియన్ నాయకులు నంగి సత్తయ్య, సుంచు కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

# బిస్మాట్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు విజయస్ఫూర్తి కార్యక్రమం





మేకర్తి దినపత్రిక సిద్దిపేట జిల్లా బ్యూరో ఇంచార్జి తాళ్ల రవీందర్ రెడ్డి,ఫిబ్రవరి 12.

సిద్దిపేట జిల్లా కేంద్రంలో బిస్మాట్ (బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ) మరియు గురుకృప జూనియర్ కళాశాల సంయుక్తంగా నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల అవగాహన కార్యక్రమం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని విపంచి కళానిలాయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది . ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి ఈ శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా హాజరైన డీఈవో శ్రీనివాస రెడ్డి గారు మాట్లాడుతూ.. విద్యార్థి జీవితంలో 10వ తరగతి మొదటి మైలురాయని దానిని ఏకాగ్రతతో అధిగమించాలని ఉద్బోధించారు. ప్రతి ఏటా సిద్దిపేట జిల్లా తెలంగాణ రాష్ట్రంలో మార్చిలో జరిగే ఫలితాల్లో మొదటి వరుసలో ఉంటుందని, అలాగే ఈ విద్యా సంవత్సరం కూడా మొదటి వరుసలో నిలవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చక్కటి క్రమశిక్షణతో, పట్టుదలతో చదివి, విజయం సాధించాలని సూచించారు. బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ మరియు గురుకృప కళాశాల వారిని అభినందించారు. అనంతరం కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా హాజరైన మామిడాల శ్రీనివాస్,రఘురాం,రమణారెడ్డి జగ్గ మల్లారెడ్డి వక్తలు మాట్లాడుతూ... మంచి ఫలితాలు రావాలంటే, అన్ని సబ్జెక్టులు కీలకమే అని అందుకోసం అన్ని సబ్జెక్టుల నిపుణులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా అభినందనీయమని బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ జగ్గ మల్లారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్తలు శ్రీనివాస శర్మ, రవి,సత్యం, రవీందర్ రెడ్డి, రాజిరెడ్డి, సికిందర్, వెంకటేష్ గంగారవేణి రవి తదితరులు మాట్లాడారు .అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి .ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు 500 మంది విద్యార్థులు పాల్గొనడం విశేషం. వివిధ పాఠశాలల కరస్పాండెంట్స్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బంగారు ఆభరణాలను డ్యూటీ సూపరింటెండెంట్ కు అందజేత.



మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 12 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

ఈ నెల 6వ తేదీన ఆసం లక్ష్మి అనే మహిళ ప్రమాదానికి గురై చికిత్స నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాబడ్డారు. అంబులెన్స్ నుండి ఆమెను ఆసుపత్రిలోకి మారుస్తున్న క్రమంలో, ఆమె ధరించిన బంగారు ఆభరణాలు కింద పడిపోయాయి. అక్కడే ఆసుపత్రి అవుట్ పోస్ట్ విధుల్లో ఉన్న డ్యూటీ కానిస్టేబుల్ మ్యకల రమేష్ గమనించి, వెంటనే ఆ ఆభరణాలను సేకరించి భద్రపరిచారు. ఆ తర్వాత మెరుగైన వైద్యం కోసం ఆమెను వెంటనే హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. దురదృష్టవశాత్తు, చికిత్స పొందుతూ ఆమె అక్కడ మరణించారు. ఆ సమయంలో సిద్ధిపేట ఆసుపత్రిలో ఆమె బంధువులెవరూ లేకపోవడంతో, కానిస్టేబుల్ రమేష్ తాను సేకరించిన బంగారు ఆభరణాలను మరియు ఆమె వద్ద లభించిన పర్సును ఆసుపత్రి డ్యూటీ సూపరింటెండెంట్కు అప్పగించారు.మృతురాలి పర్సులో లభించిన ఫోన్ నంబర్ ఆధారంగా కానిస్టేబుల్ రమేష్ ఆమె కుటుంబ సభ్యులను సంప్రదించి సమాచారం అందించారు. ఆసుపత్రి డ్యూటీ డాక్టర్ సమక్షంలో, కానిస్టేబుల్ మ్యాకల రమేష్ సదరు బంగారు ( అందజా ఎడు తులాల ) ఆభరణాలను మరియు పర్సును మృతురాలి కుటుంబ సభ్యులకు క్షేమంగా అందజేశారు.ఆపద సమయంలో బంగారాన్ని భద్రపరిచి, బాధ్యతాయుతంగా వ్యవహరించిన కానిస్టేబుల్ రమేష్ను ఆసుపత్రి సిబ్బంది మరియు మృతురాలి కుటుంబ సభ్యులు అభినందించారు.

## 4 లేబర్ కోడ్స్, జిబి జీ రామ్ జి చట్టం, జాతీయ విత్తన చట్టం రద్దు చేయాలి..

- విజయవంతం అయిన జాతీయ సమ్మె..
- సిఐటీయూసిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు శెట్టిపల్లి సత్తిరెడ్డి.

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 12 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



4 లేబర్ కోడ్స్,జిబిజి రామ్ జి చట్టం, విత్తన చట్టం రద్దు చేయాలని,8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని దేశ వ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మె చేర్యాల లో విజయవంతం అయ్యిందని సీఐటీయూ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా వారు మండల కేంద్రంలో మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను, కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన 4లేబర్ కోడ్స్ రద్దు చేస్తూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను కొనసాగించాలని, 8 గంటల పని విధానం అమలు చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ జిబిజి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని, జాతీయ విత్తన చట్టం, విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం కార్మికుల, ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసంహరించు కోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్ , చుంచనకోట సర్పంచ్ గొర్రె శ్రీనివాస్ కార్మికులకు మద్దతు గా సమ్మె లో పాల్గొని మాట్లాడారు,ఈ సమ్మె లో మధ్యాహ్న భోజన కార్మికులు ఓర్గల్ వేంకటవ్వ, తాడురి సౌభాగ్య లక్ష్మీ,కోలిపాకయాదవ్వ,పోలోజు పద్మ, తాడురి నర్సింలు, రజిత పద్మ,గ్రామ పంచాయతీ వర్కర్స్ బాల్ నర్సయ్య, బిక్షపతి, లింగయ్య, అంగన్వాడీ నాయకులు వర్కర్స్ హెల్పర్స్ సుజాత ,రాజేశ్వరి, వెంకట లక్ష్మీ, చంద్రకళ, ఐకెపి వివోఏ చంద్రం,మంతపూరి జ్యోతి,మల్లీశ్వరి,యాదమ్మ, కిసరి కవిత, బండకింది శ్రీలత, లక్ష్మీ, తేజ,పర్శ రాములు,పద్మ, నర్సింలు,లత, సుకన్య, రజిత తదితరులు పాల్గొన్నారు.

# పొలంలో తెగిపోయి వేలాడుతున్న విద్యుత్ తీగలు.

- పట్టించుకోని విద్యుత్ అధికారులు.
- ప్రమాదాల నుండి కాపాడాలని రైతుల వేడుకోలు.

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 12 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలోని తోకల గట్టుమల్లయ్య, తోకల కొమురయ్య, దొండకాయల కిష్టయ్య, అబ్బు ప్రభాకర్, మండేపల్లి సారయ్య లకు చెందిన రైతుల వ్యవసాయ పొలాల దగ్గర చేతికందేలా విద్యుత్తు తీగలు వేలాడుతూ ప్రమాదానికి నిలయంగా మారాయని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాటు వేస్తుంటే తీగలు తెగి పడడంతో రైతులు, కూలీల మీద పడే ప్రమాదం నుంచి తప్పించుకున్నామన్నారు. మధ్యలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి ప్రమాదాల నుండి కాపాడాలని విద్యుత్ అధికారులకు అనేకసార్లు మొరపెట్టుకున్నప్పటికీ పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మధ్యలో స్తంభం వేసి ప్రమాదం నుండి కాపాడాలని వేడుకున్నారు.

## నూతనంగా ఎన్నికైన నాగంపేట సర్పంచ్ రాజిరెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొండూరి గాంధీ..

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 12 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామ సర్పంచ్ పాలకవర్గ సభ్యులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొండూరి గాంధీ. గ్రామ సర్పంచ్ మద్దుల రాజిరెడ్డి. ఉప సర్పంచ్ నవీన్ కుమార్ వార్డు సభ్యులను శాలువాలతో సత్కరించారు. అలాగే నూతన రెడ్డి సంఘానికి 25 ఫ్యాన్లు అందిస్తానని కొండూరి గాంధీ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కొండూరి గాంధీ రావు మాట్లాడుతూ నూతనంగా గెలిచిన సర్పంచ్ పాలకవర్గానికి రానున్న రోజుల్లో ప్రభుత్వం ద్వారా అన్ని సంక్షేమ అభివృద్ధి పథకాల్లో అండగా ఉంటామని అభివృద్ధి విషయంలో నా వంతు సహకారం అందిస్తానని. రెవెన్యూ విలేజ్ గా దమ్మన్నపేట గ్రామమే ఉన్నది నాగంపేట గ్రామాన్ని రెవెన్యూ విలేజ్ గా ప్రకటించడానికి రాష్ట్ర రెవెన్యూ మంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్దుల రాజిరెడ్డి. ఉపసర్పంచ్ నవీన్. రంగు దేవయ్య . వార్డు సభ్యులు నాయకులు మాజీ ఎంపీపీ అంజిరెడ్డి. విలేజ్ కమిటీ అధ్యక్షులు రాజు. రమేష్. శ్రీనివాస్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాగంపేట గ్రామంలో శ్రీభక్త మార్కండేయ, షిర్డిసాయినాథ్ 23వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు

మేకార్త దినపత్రిక ఫిబ్రవరి 12 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలో శ్రీ భక్త మార్కండేయ షిర్డిసాయినాథ్ 23వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో యజ్ఞం స్వామివారికి అలంకరణ నిర్వహించారు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొండూరు గాంధీ విచ్చేశారు వారికి ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకున్నారు. గాంధీ కి ఆలయ కమిటీ నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్దుల రాజిరెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ రమేష్ ఆలయ పూజారిరాజేశ్వర్ శర్మ .రవిచంద్ర శర్మ మరియు మాజీ ఎంపీటీసీ నాగభూషణం మాజీ ఎంపీపీ నర్రా అంజిరెడ్డి. రాజు.పాలకవర్గ సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు

## కోలమద్ది గ్రామంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన ఉచిత గ్యాస్ పంపిణీ

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 12 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కోలమద్ది గ్రామంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమానికి. సర్పంచ్ ఎడబోయిన దిలీప్. మరియు పాలకవర్గం. భారతీయ జనతా పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 18 మంది లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాయిని దేవరాజు చిన్న పిడుగు స్వామి ఐలేని అంజన్ రావు చాత్ర బోయిన స్వామి అగ్గతి దేవేందర్ రంజిత్ మల్లేశం నాయకులు పాల్గొన్నారు

# ముఌ్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు 250 మంది పోలీసులతో పటిష్ఠ బందోబస్తు.

**- ఓట్ల లెక్కింపు సందర్భంగా 163 (144 సెక్షన్ అమలు),విజయోత్సవ ర్యాలీలు పూర్తిగా నిషేధశీ**
**- నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు.**

మేకార్తి దినపత్రిక, ఫిబ్రవరి 12 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా సిరిసిల్ల, వేములవాడలలో ఏర్పాటు చేసిన కౌటింగ్ కేంద్రాల వద్ద 250 మంది పోలీస్ లతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.మున్సిపల్ ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రత నిర్వహిస్తున్నామని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా163 (144 సెక్షన్ అమలు) అమలు చేస్తున్నామన్నారు.ఎన్నికలు ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉందని ఎన్నికల ఫలితాలు ప్రకటించిన అనంతరం,గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు,సభలు,బైక్ ర్యాలీలు నిర్వహించడం, డీజే కార్యక్రమాలు ఏర్పాటు చేయడం, టపాకాయలు కాల్చడం, భారీగా గుంపులు, గుంపులుగా గుమి కూడటం, ఫంక్షన్ హాల్స్‌లో సమావేశాలు ఏర్పాటు చేయడం పూర్తిగా నిషేధం అన్నారు. ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున ఆంక్షలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని,ఎన్నికల నియమాలను అతిక్రమిస్తే చట్టపరమైన తీసుకుంటాని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.

# సమన్వయంతో మహా శివరాత్రి జాతర విజయవంతం చేయాలి

**- పకడ్బందీగా తుది ఏర్పాట్లు పూర్తి చేయాలి**
**- ఇంచార్జి కలెక్టర్, మహా శివరాత్రి జాతర కమిటీ చైర్ పర్సన్ గరిమ అగ్రవాల్**
**- వివిధ శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**

మేకార్తి దినపత్రిక, ఫిబ్రవరి - 12 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



మహా శివరాత్రి జాతరను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించి.. విజయవంతం చేయాలని ఇంచార్జి కలెక్టర్, మహా శివరాత్రి జాతర కమిటీ చైర్ పర్సన్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ నెల 14, 15, 16 తేదీల్లో మహా శివరాత్రి జాతర సందర్భంగా అన్ని శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్, మహా శివరాత్రి జాతర కమిటీ చైర్ పర్సన్ గరిమ అగ్రవాల్ గురువారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.భీమేశ్వర ఆలయంలో మహా శివరాత్రి జాతర సందర్భంగా భక్తులు స్వామి వారి దర్శనాన్ని సౌకర్యంగా చేసుకునేలా తుది దశ ఏర్పాట్లు ముమ్మరంగా చేయాలని ఆదేశించారు.భక్తుల రద్దీకి అనుగుణంగా బస్ లు సిద్ధం చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. జడ్పీ డిప్యూటీ సీఈఓ, వేములవాడ మున్సిపల్ కమిషనర్, జిల్లా పంచాయతీ అధికారి సంయుక్తంగా ఆలయ పరిసరాలు, పార్కింగ్ స్థలాలు, క్యూ లైన్లు ఇతర చోట్ల మూడు షిఫ్టుల్లో సిబ్బంది ఉండేలా చూడాలని ఆదేశించారు. జాతరకు ముందు నుంచి తరువాత మూడు రోజుల వరకు పారిశుధ్య సేవలు అందించాలని సూచించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆద్వర్యంలో బస్సు స్టాండ్, పార్కింగ్ స్థలాలు, ఇతర చోట్ల పూర్తి వివరాలతో హెల్ప్ డెస్క్ లు సిబ్బంది అందుబాటులో పెట్టాలని, ప్రతి చోట అన్ని వివరాలతో కూడిన సైన్ బోర్డులు పెట్టించాలని తెలిపారు. ఆలయంలోని క్యూల వద్ద, పార్కింగ్ స్థలాల వద్ద, బస్సు స్టాండ్లలో తాగు నీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. సెస్ అధికారులు భీమేశ్వర ఆలయం, బద్ది పోచమ్మ ఆలయం, ఇతర చోట్ల 24 గంటల పాటు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు కూడా చేసుకోవాలని, అధికారులు, సిబ్బంది ఉండాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖా ఆద్వర్యంలో భీమన్న ఆలయం, ప్రసాదం కౌంటర్, పార్కింగ్ స్థలాలు ఇతర చోట్ల వైద్యులు, సిబ్బంది, అంబులెన్స్ లతో సిద్దంగా ఉండాలని వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా, అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అగ్ని మాపక శాఖా అధికారులు ప్రధాన ఆలయాల్లో ఫైర్ సేఫ్టీ పరికరాలు చెక్ చేయాలని, వారి సిబ్బంది గుడి ఆవరణలో జాతర సమయంలో సిద్దంగా ఉండాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు భక్తులకు అందించే ప్రసాదం, ఇతర ఆహార పదార్థాలను పరిశీలించాలని ఆదేశించారు. క్యూ లైన్లు, వీఐపీలు, కళ్యాణ కట్ట, ఇతర చోట్ల రద్దీ నియంత్రణ, దర్శనం పూర్తి చేసేందుకు జిల్లా స్థాయి అధికారులను నియమించామని, వారు ఆయా ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. కోడెల నిర్వహణ, సంరక్షణ జిల్లా పశు సంవర్ధక శాఖ, ఆలయ అధికారులు సమన్వయంతో చూసుకోవాలని ఆదేశించారు. జాతర ఆవరణలో ప్లాస్టిక్ వస్తువులు వినియోగించకుండా చూడాలని సూచించారు. వృద్ధులు,దివ్యాంగులకు సహాయం కోసం వీల్ చైర్లు వాలంటీరను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జాతర విధులకు హాజరయ్యే అధికారులు, సిబ్బందికి కావాల్సిన గదులు, ఆహారం, ఇతర సదుపాయాలు వేములవాడ ఆర్డీఓ, ఆలయ అధికారులు చూసుకోవాలని సూచించారు. అన్ని శాఖల జిల్లా అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎక్కడా దర్శనం, వసతులలో ఇబ్బందులు రాకుండా చూడాలని స్పష్టం చేసారు. మీడియా సెంటర్ ఏర్పాటు చేయాలని, వీఐపీ, వీవీఐపీల దర్శనానికి అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.టెలీ కాన్ఫరెన్స్ లో ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ఆలయ ఈఓ రమాదేవి తదితరులు ఉన్నారు.

# మహాశివరాత్రి జాతర సందర్భంగా పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు.

**- జాతర విజయవంతానికి అధికారులంతా సమన్వయంతో పని చేయాలి.**
**- జాతర సందర్భంగా వచ్చే భక్తుల రద్దీ దృష్ట్యా ట్రాఫిక్ నియంత్రణ,పార్కింగ్ ప్రదేశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి.**
**- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్**





మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 12 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

మహాశివరాత్రి జాతర సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.భీమేశ్వర ఆలయంలో మహా శివరాత్రి జాతర సందర్భంగా స్వామి వారి దర్శనానికి వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చే భక్తులకు స్వామి వారి దర్శనం సులభంగా, ప్రశాంతంగా జరిగేలా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ..

ఈనెల 14, 15, 16 తేదీల్లో జరుగు మహా శివరాత్రి జాతరను విజయవంతం చేయడానికి గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళికలతో చర్యలు తీసుకోవాలని సూచించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భీమేశ్వర ఆలయంతో పాటు, బడిపోచమ్మ ఆలయం,నాంపెల్లి ఆలయం,అగ్రహారం ఆలయల వద్ద భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలని తెలిపారు.జాతరకు భారీగా తరలివచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియంత్రణ,పార్కింగ్ ఏర్పాట్లు,క్యూలైన్ల నిర్వహణ, సీసీ కెమెరాల పర్యవేక్షణ, డ్రోన్ నిఘా వంటి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.మహిళల భద్రత కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడంతో పాటు,తప్పిపోయిన వారికోసం సహాయక కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు.జాతర ప్రాంగణంలో అనుమానాస్పద వ్యక్తులు,వస్తువులపై నిఘా పెంచాలని, ప్రజలకు సూచనలు చేస్తూ లౌడ్‌స్పీకర్ల ద్వారా అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అత్యవసర పరిస్థితుల కోసం ఫైర్, మెడికల్, రెవెన్యూ శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

జాతర బందోబస్తు విధుల నిమిత్తం ఇతర ప్రాంతాల నుండి వచ్చే పోలీస్ అధికారులు,సిబ్బందికి తగిన వసతి సౌకర్యాలు కల్పించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.విధులు నిర్వర్తించే సిబ్బందికి విశ్రాంతి తీసుకునేందుకు అనుకూలమైన వసతి గృహాలు, తాగునీరు,పారిశుధ్య సౌకర్యాలు,భోజన ఏర్పాట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జాతర సమయంలో పోలీస్ అధికారులు,సిబ్బంది సమన్వయంతో పనిచేసి భక్తులకు సురక్షిత, సౌకర్యవంతమైన వాతావరణంలో దర్శనం కల్పించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈసమావేశంలో వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రచారి, ఇన్స్పెక్టర్ లు వీరప్రసాద్,కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మధుకర్, రవి, నాగేశ్వరరావు, ఆర్.ఐ లు మధుకర్, యాదగిరి, రమేష్, ఎస్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు పాల్గొన్నారు.

# హైదరాబాద్ కొత్త అధ్యాయం..

**- మూడు కార్పొరేషన్లుగా జి హచ్ ఏం సి.**

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 12 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి. ప్రతినిధి.



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తెలంగాణ రాజధాని హైదరాబాద్ పౌర సేవలను అందించే ప్రధాన సంస్థ 2026 ఫిబ్రవరి .పరిపాలన సౌలభ్యం కోసం జి హచ్ ఏం సి మూడు కార్పొరేషన్లుగా విభజించిన కాంగ్రెస్ ప్రభుత్వం.( జి హచ్ ఏం సి).( సి.ఎం సి)(.ఎం ఎం సీ) లను ఏర్పాటు చేస్తూ గెజిట్ విడుదల చేసిన ప్రభుత్వం. మూడు విభాగాలుగా 300 డివిజనన్లతో కూడిన నగర పాలక వ్యవస్థ .మొత్తం 60. సర్కిల్.12 జోన్లతో కూడిన కొత్త నాగపాలక సంస్థలు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలి-సీపీఐ సీనియర్ నాయకులు గోవర్ధన్

మేకార్తి దినపత్రిక, ఫిబ్రవరి 12




బోత్ మండల కేంద్రంలో ఈ రోజు సీపీఐ మరియు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ బోత్ బస్ స్టాండ్ నుంచి ప్రారంభమై ఎంఆర్ఓ కార్యాలయం వరకు కొనసాగింది.కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేకంగా తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికులు నినాదాలు చేశారు. అనంతరం ఎంఆర్ఓ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 4 లేబర్ కోడ్స్ వల్ల కార్మికుల హక్కులు తీవ్రంగా దెబ్బతింటాయని, ఈపీఎఫ్ పెన్షన్ 7500 కు పెంచాలి కార్మికులకు అందరికీ ఆసరా పెన్షన్ అందించాలి కార్మికులకు ఉన్న రక్షణ చట్టాలు బలహీనమవుతున్నాయని,ఈపీఎఫ్ పెన్షన్‌ను కనీసం రూ.7500/-గా నిర్ణయించాలని, కనీస వేతనం చట్టబద్ధంగా అమలు చేయాలని, అసంఘటిత రంగ కార్మికులకు సంపూర్ణ సామాజిక భద్రత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే ఆమోదించకపోతే, భవిష్యత్తులో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ, ఏఐటీయూసీ. అంగన్వాడిని. హమాలీ. యూనియన్ల నాయకులు, కార్యకర్తలు, కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి.

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 12 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల మండలం కడవేరుగు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా లబ్ధిదారులకు అభినందనలు తెలియజేశారు. పేద ప్రజలకు సొంతింటి కల నెరవేర్చడం కాంగ్రెస్ పార్టీ ధ్యేయం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం సామాన్యుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి కట్టుబడి ఉంది. ఇందిరమ్మ ఇళ్లు పథకం ద్వారా నిజమైన అర్హులకు గౌరవప్రదమైన నివాసాన్ని అందించడం జరుగుతోంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, మాజీ చైర్మన్లు, కడవేరుగు గ్రామ సర్పంచ్ తాళ్ళపల్లి రమేష్, గ్రామశాఖ అధ్యక్షులు బాలచంద్రం, యూత్ కాంగ్రెస్ నాయకులు వినీత్, మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# గంజాయి రవాణా, విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

**- 26 గ్రాముల గంజాయి స్వాధీనం**

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 12 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.




సిద్ధిపేట పోలీస్ కమిషనర్ ప్రత్యేక ఆదేశాల మేరకు పట్టణంలో గంజాయి వినియోగాన్ని మరియు రవాణాను పూర్తిగా అరికట్టే చర్యల్లో భాగంగా సిద్దిపేట టూ టౌన్ పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు.

ఉదయం సుమారు 9 గంటల సమయంలో టూ టౌన్ పోలీసులు కెసిఆర్ నగర్ మరియు పరిసర ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, గుండ్ల చెరువు సమీపంలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, వారి వద్ద గంజాయి లభ్యమైంది.

**నిందితుల వివరాలు:**

కోడూరు సురేష్ (27), తండ్రి: నరసయ్య, నివాసం భరత్ నగర్, సిద్దిపేట, ఆగుళ్ళ ఎల్లేష్ (23) తండ్రి బాబు, నివాసంసిద్దిపేట. వారి వద్ద 26 గ్రాముల గంజాయి, 2 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు.నిందితులిద్దరిని అరెస్ట్ చేసి, వారిపై కేసు నమోదు చేయడం జరిగింది. అనంతరం వారిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ తెలియజేశారు.గంజాయి వంటి మత్తు పదార్థాల విక్రయానికి పాల్పడినా లేదా సేవించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, యువత ఇటువంటి వ్యసనాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును పాడు చేసుకోవద్దని ఈ సందర్భంగా సిద్ధిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ హెచ్చరించారు.

# కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సిఐటియు కార్మికుల నిరసన

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 12 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ఎంపీడీవో కార్యాలయం ముందు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సిఐటియు కార్మికుల ఆధ్వర్యంలో గురువారం రోజున నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8 గంటల పని విధానాన్ని రదుచేసి 10 గంటలు 12 గంటలు చేయాలని నాలుగు లెబర్ కోడ్స్ వల్ల కార్మికుల హక్కులు దెబ్బతీసే విధంగా ఉన్నాయి దీన్ని వెంటనే రద్దు చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని ప్రభుత్వమే నేరుగా 26వేల రూపాయలు అకౌంట్ లో ఇవ్వాలని మరణిస్తే కార్మికుడికి దాన సంస్కార్ల కోసం 20000 ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం ఐదు లక్షలు చెల్లించాలని నాలుగు కోడ్ లను రద్దు చేయాలని ప్రధాన డిమాండ్లపై ఈరోజు నిరసన చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కోశాధికారి బరిగల బిక్షపతి టేకుమల్ల రవి ఎల్లవ్వ లక్ష్మి రాజవ్వ జహంగీర్ నరసింహులు ఎల్లయ్య బిక్షపతి తోపాటు ఇతరులు పాల్గొన్నారు

# 12న జరిగే సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి

**– టి యు సి ఐ,ఏ ఐ యు కె ఎస్, ఏఐపీఐకేఎంఎస్ సంఘాల ఆధ్వర్యంలో గోడ ప్రతులు ఆవిష్కరణ**

మేకార్తి దినపత్రిక

ఈ నెల 12న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని దేశవ్యాప్తంగా అన్ని రంగాలలో పనిచేస్తున్న సంఘటిత, అసంఘటిత, ప్రైవేటు, ఔట్సోర్సింగ్, క్యాజువల్ కార్మికులకు అలాగే రైతన్ననికి వ్యవసాయ కార్మికులకు ప్రజలకు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా, అఖిలభారత ఐక్య రైతు సంఘం, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం దమ్మపేట మండల కమిటీలు పిలుపునిస్తున్నాయని ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని దమ్మపేట సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో గోడ ప్రతులను ఆవిష్కరించడం జరిగింది . ఈ సందర్భంగా టి యు సి ఐ పాల్వంచ ఏరియా కమిటీ నాయకులు కేసరి వెంకటేష్ ఏఐయుకేఎస్ మండల కార్యదర్శి పందూరి వీరబాబు ఏఐపీకేఎంఎస్ పాల్వంచ డివిజన్ అధ్యక్షులు కురసం ముత్యాలరావు మాట్లాడుతూ

వందల ఏండ్లుగా కొట్లాడి సాధించిన కార్మిక చట్టాలను కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం రద్దు చేసి వాటిస్థానంలో 4 లేబర్ కోడ్లను తేవడాన్ని కార్మిక లోకం తీవ్రంగా వ్యతిరేకించాలని, రైతాంగానికి నష్టదాయకమైనటువంటి మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పాలని ఉద్దేశంతో తీసుకొచ్చిన ఈ చట్టాలకు వ్యతిరేకంగా సంవత్సరాల తరబడి రైతాంగం పోరాడిందని ఈ పోరాట ఫలితంగా రైతాంగానికి క్షమాపణ చెపుతూ ఈ చట్టాలను రద్దు చేసుకుంటామని రాతపూర్వకంగా రాసిచ్చిన హామీలను నెరవేర్చకుండా వివిధ రూపాలలో మరలా చట్టాలను అమలు చేయటం కోసం సామ్రాజ్యవాద అమెరికాతో లోబడి స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను చేస్తుందని దాన్లో భాగంగానే రైతాంగానికి నష్టకరమైన నూతన విత్తన చట్టం పేరుతో కార్పొరేట్ కంపెనీలకు వ్యవసాయ రంగాన్ని అప్పచెప్పుతుందని ఈ చట్టం వెంటనే రద్దు చేయాలని విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని వారు డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12న జరుగుతున్న సార్వత్రిక సమ్మెను కార్మికులు కర్షకులు ప్రజలు మేధావులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు అలాగే కార్మిక సంఘాలకు సమ్మె చేసే హకు, సంఘం పెట్టుకునే హక్కు పి.ఎఫ్., ఇ.పి.ఎఫ్ హక్కులు కాలరాసివేయబడ్డాయి. కార్మికుల సంక్షేమానికి ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డులు సైతం నేడు



కనుమరుగయ్యే పరిస్థితికి ఈ 4 లేబర్ కోడ్లు నెట్టి వేస్తున్నాయి. సంక్షేమ బోర్డులలోని నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దారి మళ్లిస్తున్నాయి. ప్రైవేటు, కార్పొరేటు కంపెనీలతో కుమ్మక్కయి నిధులు కాజేస్తున్నాయి. కార్మికులకు చెందాల్సిన నిధులను దుర్వినియోగం చేస్తున్నాయి. పనికి ఉపాధి హామీ, పనిగంటల నియంత్రణ, హెల్త్ సెక్యూరిటీ, గ్రాట్యూటీ, బోనస్ ఇవేవీ లేకుండా రద్దు చేయబడుతున్నాయి. కార్మికులు మధ్యయుగాల నాటి కట్టు బానిసలుగా మారబోతున్నారు. అంతేగాకుండా దేశానికి అన్నంపెట్టే రైతాంగాన్ని బలిపీఠం ఎక్కించింది కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం. వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేందుకు, కార్పోరేట్లను సంతోషపెట్టేందుకు రైతు వ్యతిరేక 3 నల్ల చట్టాలను ముందుకు తెచ్చిందని స్వదేశీ విదేశీ కార్పొరేట్ సంస్థలకు భూమిని కారు చౌకగా దారాదత్తంగా ఇవ్వడాన్ని వ్యతిరేకించండి. అభివృద్ధి పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న పి.పి.పి విధానాలను వ్యతిరేకించండి. కనీస వేతనం 30 వేల రూపాయలు ఇవ్వాలి. సమాన పనికి సమాన వేతనాన్ని ఇవ్వాలి. అన్ని రంగాలలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి. అమెరికాతో కుదుర్చుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలి. సబ్కి బీమా సఖి రక్ష బిల్లును రద్దు చేయాలి. ఆదివాసీ ప్రాంతాల్లో రాజ్యాంగం ఇచ్చిన 5, 6 వ షెడ్యూలను అమలు చేయాలి. ట్రంప్ దురాక్రమణ విధానాలను, దాడులను వ్యతిరేకించండి. మోదీ బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు విధానాలను ప్రతిఘటించండి. ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులన్నింటినీ అమలు చేయాలని తక్షణమే 4 లేబర్ కోడ్లను, రైతు వ్యతిరేక 3 నల్ల చట్టాలను రద్దు చేయాలనీ, విబిజి రామిని వెనక్కి తీసుకోవాలి. నూతన జాతీయ విత్తన చట్టానీ రద్దు చేయాలి. విద్యుత్ (సవరణ) బిల్లు- 2025నూ రద్దు చేయాలి. ఇన్సూరెన్స్ రంగంలో 100 శాతం ఎఫ్ ఐని రద్దు చేయాలి. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి. ప్రైవేటు, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, క్యాజువల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి. స్కీవర్కర్లను కార్మికులుగా గుర్తించి వారికి అన్ని రకాల వసతులను కల్పించాలి. ఎం.వి.యాక్టు-2019 సవరించాలని కార్మికులు కదం తొక్కి సమ్మెను జయప్రదం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో తామ రాముడు, కుంజ కాంతారావు, సున్నం జగన్ తదితరులు పాల్గొన్నారు

# అసమాన వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలి

**– అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము**

మేకార్తి దినపత్రిక

భారత్ అమెరికాల మధ్య జరిగిన అసంబద్ధ ఒడం బడికను వెంటనే రద్దు చేయాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. భారత్ అమెరికాల మధ్య జరిగిన ఈ ఒప్పందాన్ని నిరసిస్తూ పిబ్రవరి 12న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె దమ్మపేట మండల కేంద్రంలో జరిగే సార్వత్రిక సమ్మెకు అఖిలభారత ఐక్య రైతు సంఘం సిపిఐ ఎంఎల్ మస్ లైన్ సంపూర్ణంగా మద్దతు



ఇస్తుందని తెలియజేశారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ట్రంపు ఆంక్షలకు లొంగి " భారత్ అమెరికాల మధ్య అసంబద్ధ వడంబడికపై సంతకం" చేశారని, ఈ ఒడంబడికను వెంటనే రద్దు చేసుకోవాలని డిమాండ్ చేసినారు. ఈ ఒప్పందం మీద సంతకం చేయడం అంటే, భారతదేశ సార్వభౌమాధికారాన్ని అమెరికాకు తాకట్టు పెట్టడమే అన్నారు. ఈ ఒప్పందాల వల్ల భారత ప్రజలకు భారత రైతాంగానికి పాడి పరిశ్రమకు, బీమా సంస్థలకు నష్టం వాటిలే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించినారు. ఈ ఒప్పందం ప్రకారం భారతదేశం తన సరుకులను అమెరికాలో 50 శాతం శుంకాలతో అమ్ముకోవలసి వస్తుందని, అమెరికా మాత్రం తన వస్తువులను సున్నా శాతం సుంకంతో వ్యాపారం చేసుకుంటుందని, ఈ విధానం వలన భారత మార్కెట్ను అమెరికా వస్తువులతో నింపి వేసే ప్రమాదం ఉందని ఆయన అన్నారు.భారతదేశంలోని చిరు వ్యాపారులు రైతులు విపరీతమైన నష్టాలను చవిచూడవలసి వస్తుందని ఆయన పేర్కొన్నారు. భీమా రంగంలో ప్రైవేటు వాళ్లకు 100% అనుమతించడం అంటే, సామాన్యుడి జీవిత భద్రతను గాలికి వదిలేయటమేనని ఆయన హెచ్చరించారు. అందుకే భారత అమెరికాల మధ్య జరిగిన అసమాన, అసంబద్ధ వడంబడికను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ ఒప్పందాలు రద్దయేంతవరకు పార్టీ ఆధ్వర్యంలో అన్ని రకాల ప్రజాసంఘాలను ఐక్యం చేసుకొని పోరాటాలు కొనసాగిస్తామని ఆయన తెలియజేసినారు.

# ఊరుగొండ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

మేకార్తి దినపత్రిక

స్వయం పరిపాలన దినోత్సవం వంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెరగడంతోపాటు పనిపట్ల శుద్ధ కలుగుతుందని దామెర మండలం ఊరుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వై. సత్యనారాయణ అన్నారు. బుధవారం దామెర మండలం ఊరుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఉపాధ్యాయుల కృషి పట్టుదల ఆయా పాఠ్యాంశాలపై పట్టు సాధించేందుకు ఏ విధంగా కృషి చేయాలో విద్యార్థులకు ఈ ఒక్కరోజు అనుభవం నేర్పుతున్నారు. భవిష్యత్తులో వివిధ రంగాల్లో రాణించేందుకు విద్యార్థులకు ఈ విధమైన అనుభవాలు చక్కగా ఉపయోగపడతాయన్నారుభవిష్యత్తులో ఏ రంగంలో రాణించాలన్నప్పటికీ విద్యార్థుల ఫౌండేషన్ సక్రమంగా ఉండాలని, ఆయా పాఠ్యాంశాలపై పటిష్టమైన అవగాహన పెంపొందించుకున్నప్పుడే అది సాధ్యమవుతుందని చెప్పారు. విద్యార్థుల ఉన్నతి కోసం ఉపాధ్యాయులు ఏ



విధంగా సంవత్సరమంతా కష్టపడతారో విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. స్వయం పరిపాలన దినోత్సవం లో పదో తరగతి విద్యార్థిని సహస్ర జిల్లా విద్యాశాఖ అధికారిగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా నాగవైష్ణవి, మండల విద్యాశాఖ అధికారిగా హేమ చందు వ్యవహరించారు.సబ్జెక్టుల వారిగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి చక్కని ప్రతిభ కనబరుశారు.ఈ సందర్భంగా ఆయా పాఠ్యాంశాల్లో మెరుగైన ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం డాక్టర్ ఆర్. గణపతి, విజయప్రభ, అనిత కుమారి, డాక్టర్ వి జగన్, వసుంధర దేవి, స్వరూప రాణి, ఏ. రాజేంద్రప్రసాద్,వంగేటి లక్ష్మీనారాయణ, సి ఆర్ పి. జి. నరేష్, శ్రీనివాస్ సురేందర్, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# సదాశివాపేట,సంగారెడ్డి మున్సిపాలిటీలపై గులాబీ జెండా ఎగరడం ఖాయం ఎమ్మెల్యే చింత ప్రభాకర్

మేకార్తి దినపత్రిక



సదాశివపేట మున్సిపల్ ఎన్నికల సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా సదాశివాపేట పట్టణంలోని 11వ వార్డు భాష్యం స్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్కు చేరుకుని ఓటు వేశారు. ఓటు హక్కు వినియోగించిన అనంతరం ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, సదాశివాపేట మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరడం ఖాయం.ప్రజల తీర్పుతో బిఆర్ఎస్ పార్టీ మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోనుంది. సదాశివాపేటలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, మౌలిక వసతుల అభివృద్ధి ఈ రోజు కూడా ప్రజల మనసుల్లో నిలిచిపోయింది. అందుకే మరోసారి బిఆర్ఎస్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారు.సదాశివాపేటతో పాటు సంగారెడ్డి పట్టణ ప్రజలకు ఒక్కటే విజ్ఞప్తి అభివృద్ధికి అంకితమైన బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి.ప్రజా మద్దతుతో, ప్రజల ఆశీర్వాదంతో రెండు సంవత్సరాల తరువాత తిరిగి బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం.ప్రజలు అవగాహనతో ఓటు వేసి, అభివృద్ధి కోరే నాయకులను ఎన్నుకోవాలని సూచించారు.

# రేపటి మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు

- ఉదయం 08.00 గంటలకు కౌంటింగ్ ప్రారంభం
- ముందుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు
- ఇంచార్జ్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్
- సిరిసిల్ల, వేములవాడలోని సినారె కళామందిరంలో కౌంటింగ్ ఏర్పాట్ల పరిశీలన

మేకార్తి దినపత్రిక, ఫిబ్రవరి -12 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి






సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేశామని ఇంచార్జ్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు. సిరిసిల్ల సినారె కళామందిరంలో మాక్ కౌంటింగ్ ప్రక్రియ శుక్రవారం చేయగా, ఇంచార్జ్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. వేములవాడ సినారె కళామందిరంలో మాక్ కౌంటింగ్ ప్రక్రియను ఇంచార్జ్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో సినారె కళామందిరాల్లో కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వెల్లడించారు. బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూంలలో భద్రపరిచామని, ఇప్పటికే ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి ఏర్పాట్లు పరిశీలించామని వివరించారు.శుక్రవారం ఉదయం 08.00 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కిస్తారని వివరించారు. ఒక్కో వార్డుకు ఒక టేబుల్ చొప్పున ఏర్పాటు చేశామని తెలిపారు. ఒక్కో టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్వైజర్, ఇద్దరు అసిస్టెంట్లు, మూడు టేబుల్ లకు కలిపి ఒక ఆర్ఓ, ఏఆర్ఓ ఉంటారని వెల్లడించారు. సిరిసిల్లలో మొత్తం 39 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 78 మంది కౌంటింగ్ అసిస్టెంట్లను నియమించామని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మొత్తం ప్రక్రియ పూర్తి చేస్తామని వివరించారు. వేములవాడ లో మొత్తం 28 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 56 మంది కౌంటింగ్ అసిస్టెంట్లను నియమించామని తెలిపారు. అధికారులు, సిబ్బందికి ఇప్పటికే శిక్షణ పూర్తి చేశామని తెలిపారు. ఈ ప్రక్రియ పర్యవేక్షణకు గెజిటెడ్ అధికారులను నియమించామని పేర్కొన్నారు. పరిశీలనలో ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, ఎన్నికల విభాగం అధికారులు శ్రీనివాసాచారి, మీర్జా ఫసహత్ అలీ బేగ్, అన్సార్ తదితరులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి జాతర ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్

మేకార్తి దినపత్రిక , ఫిబ్రవరి -12 వేములవాడ



మహా శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడలో చేస్తున్న ఏర్పాట్లను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ గురువారం పరిశీలించారు. పార్కింగ్ ఏరియా, క్యూ లైన్లు, పారిశుధ్య పనులు, ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు సులభంగా దర్శనం కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. పరిశీలనలో డీఆర్డీఓ గీత, ఆర్ అండ్ బీ ఈఈ నరసింహాచారి, డీఈ శాంతయ్య, ఆలయ ఈఈ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 1 నుంచి లైసెన్స్ లేనివారిపై కఠిన చర్యలు

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 12 హైదరాబాద్



తెలంగాణ హైదరాబాద్: ట్రాఫిక్ పోలీసులు మార్చి 1 నుంచి వాహనదారులపై కఠిన చర్యలు తీసుకోనున్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనివారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నారు. ఒరిజినల్ లేదా డిజిటల్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి. లైసెన్స్ లేకుండా పట్టుబడితే భారీ జరిమానాతో పాటు వాహనం సీజ్ చేసే అవకాశం ఉంది. లైసెన్స్ లేని వారికి వాహనం ఇస్తే, ప్రమాదం జరిగినప్పుడు యజమానిని బాధ్యుడిని చేస్తారు. ఇన్సూరెన్స్ క్లెయిమ్ కూడా రాదు.

## ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో ప్రజాస్వామ్యంలో భాగంగా తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించిన ప్రతి ఓటరుకూ నా దయపూర్వక కృతజ్ఞతలు.

మేకార్తి దినపత్రిక



మీరు వేసిన ప్రతి ఓటు కేవలం ఒక గుర్తుకే కాదు...మన పట్టణ భవిష్యత్తుకి వేసిన నమ్మకపు ముద్ర.మన పిల్లల రేపటికి ఇచ్చిన భరోసా.మన అభివృద్ధికి ఇచ్చిన ఆశీర్వాదం.ఎండను, అలసటను లెక్కచేయకుండా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ నా మనస్ఫూర్తి ధన్యవాదాలు. మీలో కనిపించిన ప్రజాస్వామ్య స్ఫూర్తి నాకు మరింత బాధ్యతను గుర్తు చేసింది. రానున్న రోజుల్లో ఆందోల్--జోగిపేటను శుభ్రంగా, సురక్షితంగా, అభివృద్ధి పరంగా ముందుండే మున్సిపాలిటీగా తీర్చిదిద్దడానికి అహర్నిశలు కృషి చేస్తాను. ప్రతి ఇంటికి ఆరోగ్యం, ప్రతి కుటుంబానికి సంక్షేమం, ప్రతి యువకుడికి అవకాశం -- ఇదే నా సంకల్పం. మీరు చూపిన విశ్వాసం నా బలం. మీ ఆశలు నా బాధ్యత. మీ అభివృద్ధి నా ధ్యేయం. మనమంతా కలిసికట్టుగా ముందుకు సాగితే ఆందోల్--జోగిపేట అభివృద్ధి కథను కొత్త చరిత్రగా రాయగలం. ప్రతి ఓటరుకూ మరొకసారి హృదయపూర్వక నమస్కారాలు. మీ సేవలో దామోదర్ రాజనర్సింహ తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి వర్యులు

# 90 రోజుల్లో అక్షరాస్యతే లక్ష్యం

- 'అమ్మకు అక్షరమాల'తో నిరక్షరాస్య మహిళలకు విద్యాబాట
- గీసుగొండలో ఉత్సాహంగా అమలు

మేకార్తి దినపత్రిక



గీసుగొండ మండలంలో నిరక్షరాస్య మహిళలకు అక్షరాస్యత కల్పించేందుకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన 'అమ్మకు అక్షరమాల' కార్యక్రమం సత్ఫలితాల దిశగా సాగుతోంది. మహిళా సంఘాల సభ్యులను చదవడం, రాయడం నేర్పించేందుకు గ్రామ సంఘాల వివోఏలు, ప్రతినిధులు, వాలంటీర్లు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు సమన్వయంతో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా అడల్ట్ ఎడ్యుకేషన్ ఉమ్మడి జిల్లా డిప్యూటీ డైరెక్టర్ పి. రమేష్ రెడ్డి కొనాయమాకుల, మరియాపురం గ్రామాలను సందర్శించి కార్యక్రమ అమలును పరిశీలించారు. అభ్యాసకులు, వాలంటీర్లు, గ్రామ సంఘ ప్రతినిధులతో మాట్లాడి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బొమ్మల ఆధారిత ప్రత్యేక పాఠ్యపుస్తకం ద్వారా అక్షరాలు, అంకెలను సులభంగా గుర్తుంచుకునే విధానం అమలు చేస్తున్నామని తెలిపారు. పలుకుబడి అవసరం లేకుండా వయోజనులు సులభంగా నేర్చుకునేలా రూపొందించిన ఈ పద్ధతితో 90 రోజుల్లో చదవడం, రాయడం పూర్తి స్థాయిలో సాధ్యమవుతుందని చెప్పారు. ప్రతి గ్రామ సంఘంలో సుమారు 60 మందిని గుర్తించి శిక్షణ అందిస్తున్నామని వెల్లడించారు. మండల ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్ మాట్లాడుతూ, ఇంటింటా అక్షరాస్యతే లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు చదువు నేర్పేలా ముందుకు రావాలని, చదువుకున్న యువత వాలంటీర్లుగా నమోదు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా సీఈఓ దివ్య దేవరాజన్, డీఆర్డీఓ రామ్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా అమలవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, వివోఏలు, గ్రామ సంఘ ప్రతినిధులు, వాలంటీర్లు, అభ్యాసకులు పాల్గొన్నారు. మహిళల సాధికారతకు అక్షరాస్యతే పునాది అని అధికారులు పేర్కొన్నారు.

## కూడలి శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానం లో షాపులు ఏర్పాటు కు వేలం పాట నిర్వహించారు

మేకార్తి దినపత్రిక



ఎన్టీఆర్ జిల్లా దాములూరు శ్రీ సంగమేశ్వర స్వామి తిరునాళ్ల కు సంబంధించి పంచాయతీ స్థలం వేలం పాటకు 25000/ రూ. డిపాజిట్ ను పాట లో పాల్గొనేవారు కట్టవలసిందిగా తెలపగా వేలంపాటకు సంబంధించి ప్రభుత్వం ధర 3 లక్షల 30,000 నిర్ణయించగా ఆ పై ఎవరైనా పాడుకొని పంచాయతీ స్థలాన్ని దక్కించుకోవచ్చు అని తీర్మానం చేయగా పాట పాడుకోవడం కోసం ఎవరు ముందుకు రాకపోవడంతో గ్రామ పంచాయితీ అధికారులు నిర్ణయం మేరకు ముందుకు వెళ్తామని తెలిపారు ఈ కార్యక్రమం లో దాములూరు గ్రామ సర్పంచ్ గాదెల రామారావు,తౌర్ర గుడిపాడు గ్రామ సర్పంచ్ చెరుకూరి హైమారావు సంఘ మేశ్వర స్వామి దేవాలయం ఛైర్మన్ గింజుపల్లి శ్రీనివాసరావు యం.పి.డి.ఓ.ప్రసాదరావుఈ.ఓ.పి.ఆర్.డి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సొంత నిధులతో ముళ్ల పొదల తొలగింపు

- గ్రామ సర్పంచ్ పడమటి రమేష్

మేకార్తి దినపత్రిక



పుల్కల్ మండల పరిధిలోని ముదిమాణిక్యం గ్రామంలో గ్రామ అభివృద్ధియే తన లక్ష్యం అని నూతనంగా ఎనికైనా సర్పంచ్ పడమటి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముదిమాణిక్యం గ్రామంలోని నాగుల్ చెరువు కట్టపై ఉన్న మూళ్ళ పోదలను తొలగించడం అలాగే ముదిమాణిక్యం తండా చౌరస్తా నుండి ముదిమాణిక్యం వరకు ప్రయాణికుల సౌకర్యార్థం రోడ్డుకు ఇరువైపుల ఉన్న పోదలను తొలగించడం జరిగింది.ముదిమాణిక్యం గ్రామ శివారులోని నాగులమ్మ చెరువుకు సర్పంచ్ పడమటి రమేష్ మరమ్మతు పనులను ప్రారంభించారు. చెరువుకట్టపై పెరిగిన ముళ్లపొదలు, పిచ్చి మొక్కలతో రైతులు, ప్రజలు అటుగా నడిచేందుకు పడుతున్నపాట్లను గమనించిన సర్పంచ్ జేసిబి సహకారంతో చెట్లను, ముళ్లపొదలను, పిచ్చి మొక్కలను తొలగించి ఆనకట్టను చదును చేయించారు. గత ఖరీఫ్ సీజన్లో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీవర్షాలకు నాగులమ్మచెరువు ఆనకట్ట మధ్యలో గండి తెగిపోవడంతో చెరువులో చుక్కనీరు లేకుండాపోయింది. ఆనకట్టకు మరమ్మతు పనులు పూర్తయినందున వచ్చే ఖరీఫ్ సీజన్లో కురిసే వర్షాలతో చెరువులో నీరు నిల్వ ఉండే అవకాశాలు ఉంటాయని, ఫలితంగా ఆయకట్టు సాగులోకి వస్తుందని సర్పంచ్ ఆశాభావం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో చెరువు అస్టెంట్ ఇంజనీర్ నించిత, వర్క్ ఇన్స్పెక్టర్ పాపయ్య, ఉపసర్పంచ్, వార్డు మెంబెర్స్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రాయలగండి బ్రహ్మోత్సవాల గోడపత్రికల ఆవిష్కరణ

- ముఖ్య అతిథిగా మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూలు జిల్లా పదర మండలంలోని రాయల గండి జాతర బ్రహ్మోత్సవాలు తేదీ 21.02.2026 శనివారం నుండి 25.02.2026 బుధవారం వరకు జరగనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా రాయగండి లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల గోడపత్రికను మంత్రి కొండా సురేఖ ఆవిష్కరించారు. స్థానిక ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ తో కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ ఈ బ్రహ్మోత్సవాలు సందర్భంగా జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు మరియు జిల్లాస్థాయి కోలాట పోటీలు కూడా జరుగుతాయని తెలిపారు. అదేవిధంగా తేదీ 22.02.2026 ఆదివారం ఉదయం 10:15 ని!!లకు శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి కళ్యాణంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. స్వామివారి బ్రహ్మోత్సవాల గోడపత్రికలకు సహకరించిన జిఎన్ఆర్ ఆదిత్య స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ యాదమ్మ హలరాజ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బౌరాపూర్ జాతరకు రాష్ట్ర మంత్రి సీతక్క రాక

- జాతరకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని సూచన

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం నల్లమల్ల అడవుల్లో ఆదివాసుల అతి పెద్ద పండుగ అయినటువంటి జాతరకు వేళయింది. జాతరకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క రానున్నారు అని అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు. అత్యంత వైభవంగా జరిగే జాతర బ్రహ్మోత్సవాలు ఈనెల 14న ప్రారంభం కానున్నాయి. ఉత్సవాల్లో చెంచు గిరిజనుల సాంప్రదాయాలు ఉట్టిపడనున్నాయి. శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకునేందుకు అడవి మార్గంలో భక్తులు పాదయాత్రగా వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఆడబిడ్డ, అల్లుడైన స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం ఈ జాతరలో ప్రధాన ఘట్టంగా చెప్పుకోవచ్చని స్థానికులు చెప్తున్నారు. అదేవిధంగా నల్లమల మారుమూల ప్రాంతంలో జరిగే ఈ జాతరకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఉన్నందున, అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఆయా శాఖల సంబంధిత అధికారులకు సూచించారు. జాతర సాధనన్న సమయంలో ఈ అడవిలో ప్లాస్టిక్ను నిషేధించినట్లు అటవీ అధికారులు స్పష్టం చేశారు.

## బోథ్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ గారి సమక్షంలో కాంగ్రెస్ లో చేరికలు

- గుడిహత్నూర్ మండలం (సోపాన్) ముత్నూర్ టిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి భారీ సంఖ్యలో చేరికలి
- అభివృద్ధితో కలిసి నడుస్తాం అన్న గ్రామస్తులు





మేకార్తి దినపత్రిక, ఫిబ్రవరి 12

గుడిహత్నూర్ మండలం ముత్నూర్ గ్రామం నుండి, జై భీం సమాజ అధ్యక్షులు మొగ్గే గంగాధర్, వాగ్మరే రఘునాథ్, మహిళా అధ్యక్షులు అనురాధ వాగ్మరే,ఉపాధ్యక్షులు చరణ్ గులవీ, యూత్ అధ్యక్షులు అభిషేక్,ఉపాధ్యక్షులు నక్క రాజు తో పాటు పలువురు ప్రముఖులు,పెద్దలు , మహిళలు, యువకులు నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్ సమక్షంలో భారీ సంఖ్యలో చేరారు. చేరిన వారు మాట్లాడుతూ, ఆడే గజేందర్ నియోజకవర్గానికి చేస్తున్న సేవలు, కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు, అభివృద్ధి చూసి తమ గ్రామ భవిషత్తు కోసం పార్టీలో చేరుతున్నామన్నారు .అనంతరం ఆడే గజేందర్ మాట్లాడుతూ గ్రామస్తుల అభ్యర్థన మేరకు వారు కోరినట్టుగా బుద్ద విహార్ షెడ్డు నిర్మాణం, హనుమాన్ మందిరం షెడ్డు,పోచమ్మ మందిర ఆలయ అభివృద్ధి, పలు రోడ్లు, నాళాల పనులు విడతల వారిగా త్వరలో చేపడతాం అన్నారు.గతంలో ప్రభుత్వం10 ఏళ్లు రేషన్ కార్డులు ఇవ్వకుండా, డబుల్ బెడ్రూం ,దళితులకు భూములు, దళిత బంధు ఇవ్వకుండా మాయ మాటలు చెప్పిన వారికి రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. మోదీ ప్రభుత్వం కూడా, కాలా దన్ వాపస్, గారిబోకు 15 లాక్, అనేక తప్పుడు వాగ్దానాల ద్వారా గద్దెనెక్కరన్నారు. ఈ రెండు పార్టీ లను నమ్మితే మన గోస పడతాం అన్నారు. రానున్న రోజుల్లో ఎన్నికలలో మన కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకొని మన గ్రామాలను మనమే అభివృద్ధి చేసుకుందాం అన్నారు. ఈ కార్య క్రమంలో గుడిహత్నూర్ సర్పంచ్ ఆడే శీల, నియోజక వర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, సద్దాం, లాందాడే నాగ్నాథ్, సీనియర్ నాయకులు అంకతి, రవి, ససానే మాధవ్, గణేష్ ముండే, క్రాంతి, అర్షద్,శ్రీకర్ గౌడ్, ఆడే జైపాల్,సమీర్,భివాజీ,ఖాజా బాయ్ ,భలేరావు లక్ష్మణ్, ముత్నూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, శ్రీధర్ మహారాజ్, రవి ముండే, మాధవ్ , సారంగపాణి పలువురు ప్రముఖులు,కార్యకర్తలు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వర్గరథం మరమ్మతులు పూర్తి

- శాయంపేటలో ఘనంగా ప్రారంభం

మేకార్తి దినపత్రిక



శాయంపేట (హ) గ్రామంలో దాత సముద్రాల యాకస్వామి (స్టేషన్) సహకారంతో స్వర్గరథానికి మరమ్మతులు చేపట్టి నూతనంగా సిద్ధం చేశారు. మరమ్మతులు పూర్తైన అనంతరం కొబ్బరికాయ కొట్టి స్వర్గరథాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దాత యాకస్వామి సేవలను గ్రామస్తులు ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అవసరాలకు సహకరిస్తూ ముందుకు రావాలని దాతలను కోరారు.

## ఉమామహేశ్వర క్షేత్రంలో మహాశివరాత్రి కరపత్రాలు విడుదల

- ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామం నుండి ఐదు కిలోమీటర్ల దూరంలో శ్రీశైలం ఉత్తరద్వారంగా పిలవబడే శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఉమామహేశ్వర ఆలయ చైర్మన్ మాధవరెడ్డి తెలిపారు. బుధవారం రోజు హైదరాబాదులో అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా ఉత్సవాల కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీటి వసతి అలాగే భక్తుల రాకపోకలకు సంబంధించిన అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర ఆలయ చైర్మన్ మాధవరెడ్డి తో పాటు ఈవో మరియు ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో ఒక మల్టీనేషనల్ కంపెనీలో మేనేజర్గా

**- పనిచేస్తూ, లక్షల్లో జీతం తీసుకునే ఒక యువకుడు**

మేకార్తి దినపత్రిక
ఒక యువకుడు తన కుటుంబంతో కలిసి వారం రోజుల విహారయాత్ర కోసం లడఖ్ వెళ్లాడు. అక్కడ వారికి కేటాయించిన డ్రైవర్ సుమారు 28 ఏళ్ల యువకుడు. అతనికి వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు, భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.ప్రయాణంలో వారి మధ్య ఈ విధంగా సంభాషణ జరిగింది:పర్యాటకుడు: "ఈ వీకెండ్తో టూరిస్ట్ సీజన్ అయిపోతుంది కదా.. ఆ తర్వాత నువ్వు ఏం చేస్తావు? గోవా, ఢిల్లీ లాంటి పెద్ద నగరాల్లో హోటల్స్ లో పనికి వెళ్తావా?"డ్రైవర్ (యువకుడు): "లేదు సార్, నేను ఇక్కడే ఉంటాను. లడఖ్ వదిలి నేను ఎక్కడికీ వెళ్లను."పర్యాటకుడు: "కానీ ఇక్కడ శీతాకాలం చాలా భయంకరంగా ఉంటుంది కదా.. అప్పుడు నువ్వు ఏం చేస్తావు?"యువకుడు: "పెద్దగా ఏమీ లేదు సార్.. నేను సియాచిన్ వెళ్తాను."నేను సియాచిన్ వెళ్తాను."పర్యాటకుడు (ఆశ్చర్యంగా): "సియాచినా? అది ఇక్కడి కంటే ఎంతో చలిగా ఉంటుంది కదా!"యువకుడు: "అవును సార్, నేను అక్కడ భారత సైన్యానికి 'లోడర్' (బరువులు మోసేవాడు)గా వెళ్తాను. ఇది కాంట్రాక్ట్ ఉద్యోగం. నా లాంటి కొంతమంది ఇక్కడి నుండి సియాచిన్ బేస్ క్యాంప్ వరకు సుమారు 250 కిలోమీటర్లు నడిచి వెళ్తాము. దానికి 15 రోజులు పడుతుంది. అక్కడ మెడికల్ టెస్టులు చేస్తారు, పాస్ అయితే యూనిఫామ్, బూట్లు, హెల్మెట్ ఇస్తారు. అలా అక్కడ 3 నుండి 4 నెలలు ఉండి పని చేస్తాం."

**పర్యాటకుడు: "అక్కడ మీరు చేసే పని ఏమిటి?"**

యువకుడు: "మేము సామాగ్రిని మోస్తాం. సైన్యం హెలికాప్టర్ల ద్వారా ఆహారం, ఇతర వస్తువులను జారవిడుస్తుంది. ఆ వస్తువులను మేము వీపున వేసుకుని ఒక పోస్ట్ నుండి మరొక పోస్ట్కు చేరవేస్తాం. అదంతా మంచు పలకల ప్రాంతం. ట్రక్కులు వెళ్లలేవు. స్నో స్కూటర్లు శబ్దం చేస్తాయి, అది శత్రువులకు తెలిసిపోయే ప్రమాదం ఉంది. అందుకే మేము తెల్లవారుజామున 2 గంటలకు బయలుదేరుతాం. టార్చ్ లైట్లు కూడా వాడకూడదు. నిశ్శబ్దంగా, చీకటిలో నడవాలి. అక్కడ గుర్రాలు, గాడిదలు కూడా బ్రతకలేవు. -50డిగ్రీల చలిలో, 18,000 అడుగుల ఎత్తులో ఏ జంతువు ప్రాణాలతో ఉండలేదు." పర్యాటకుడు: "అక్కడ ఆక్సిజన్ కూడా తక్కువగా ఉంటుంది కదా.. అంత బరువు ఎలా మోస్తారు యువకుడు: "అందుకే 15 కేజీల కంటే ఎక్కువ బరువు ఇవ్వరు. మేము రోజుకు కేవలం రెండు గంటలు మాత్రమే పని చేస్తాము. మిగిలిన సమయం అంతా



శరీరాన్ని ప్రాణాలతో ఉంచుకోవడానికే సరిపోతుంది."

**పర్యాటకుడు: "ఇది ప్రాణాలతో చెలగాటం కదా.."**

ఆ యువకుడు కాసేపు మౌనంగా ఉండి ఇలా అన్నాడు: "నా స్నేహితులు చాలా మంది తిరిగి రాలేదు. కొందరు మంచు లోయల్లో పడిపోయారు, మరికొందరు శత్రువుల కాల్పుల్లో చనిపోయారు. అన్నిటికంటే పెద్ద ప్రమాదం 'ఫ్రాస్ట్ బైట్' (అత్యధిక చలి వల్ల శరీర భాగాలు కుళ్ళిపోవడం). నిజం చెప్పాలంటే అక్కడ మరణం అనివార్యం అనిపిస్తుంది."

**పర్యాటకుడు: "అయితే మీకు జీతం చాలా బాగా ఇస్తారేమో?"**

యువకుడు: "నెలకు ?18,000. సైన్యం మా ఖర్చులన్నీ చూసుకుంటుంది. మూడు నెలల్లో నేను 50 వేల వరకు దాచుకోవచ్చు. నా కుటుంబం గడవడానికి అది చాలు. అన్నింటికంటే మించి.. మన దేశం కోసం, మన సైన్యం కోసం ఏదో చేశామన్న తృప్తి మిగులుతుంది."ఆ మాట వినగానే ఢిల్లీ నుండి వచ్చిన పర్యాటకుడు నిశ్శబ్దమైపోయాడు. ఏసీ రూముల్లో ఉంటూ, 50 లక్షల ప్యాకేజీ తీసుకుంటున్న తను, ఆ యువకుడి ముందు చాలా చిన్నవాడిగా అనిపించాడు.

**మనం నేర్చుకోవాల్సిన పాఠం:**

-50డిగ్రీల చలిలో, 18,875 అడుగుల ఎత్తున, మృత్యు నీడలో ఆ యువకుడికి రోజుకు ?600 కూలీ చాలా "పెద్దది"గా కనిపిస్తోంది.దేశం కోసం ఏదో ఒకటి చేస్తున్నామనే ఆ భావనే వారి జీవితానికి అర్థాన్ని ఇస్తోంది.సోషల్ మీడియాలో విషం చిమ్మేవారు, నగరాల్లో కూర్చుని ఉపన్యాసాలు ఇచ్చేవారు.. ఆ గడ్డకట్టే చీకటిలో పది నిమిషాలు కూడా నిలబడలేరు.మీ పిల్లలను మాల్స్కు తీసుకెళ్లండి, పిజ్జాలు తినిపించండి.. కానీ, ఒకసారి ఈ కథను కూడా వారికి చెప్పండి. ఈ దేశానికి వెన్నెముక ఎవరు అనేది వారికి అర్థం కావాలి.దేశభక్తి అంటే కేవలం నినాదాలు చేయడం కాదు; అది త్యాగం, క్రమశిక్షణ, బాధ్యత నుండి పుడుతుంది.మనం సుఖంగా పడుకున్నామంటే, అర్థరాత్రి 2 గంటల సమయంలో ఆ గడ్డకట్టే మంచులో మన శాంతి కోసం ఎవరో భారాన్ని మోస్తున్నారని గుర్తుంచుకుందాం.వారు ఉన్నారు కాబట్టే.. మనం ఉన్నాం!

# కీ.శే.శ్రీ నితిన్ భాయ్ కి నివాళులు అర్పించిన కార్మికులు




మేకార్తి దినపత్రిక
దేశాయ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ కీ.శే.శ్రీ నితిన్ బాయి దెసాయి ఇటీవల చనిపోయిన సందర్భంగా చిత్రపటానికి ముస్తాబాద్ దేశాయి బీడీ ముస్తాబాద్ సెంటర్ టేకేదర్ అధ్యక్షుడు బద్దెపూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని కోరుకొన్నారు. ఈ కార్యక్రమంలో రంగయ్య .శంకర్. నర్సింలు. కిషన్. రాజు లు .మేనేజర్ అ.మేనేజర్ .చేకర్స్. ఫ్యాకర్స్ అందరు పాల్గొన్నారు.

# సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో లెక్కింపు కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ కింద నిషేధాజ్ఞలు.

మేకార్తి దినపత్రిక
తెలంగాణ రాష్ట్ర రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఈ నెల 13-02-2026న సిద్దిపేట కమిషనరేట్ పరిధిలోని నాలుగు కేంద్రాలలో (చేర్యాల, హుస్నాబాద్, దుబ్బాక, మరియు గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలలో) జరగనుంది. ఈ సందర్భంగా శాంతిభద్రతలను పరిరక్షించేందుకు లెక్కింపు కేంద్రాల వద్ద సిద్దిపేట పోలీస్ కమిషనర్ రశ్మి పెరుమాళ్ 163 బి ఎన్ ఎస్ ఎస్(గతంలో సెక్షన్ 144) ప్రకారం నిషేధాజ్ఞలు జారీ చేయడమైనది. ఐదు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమిగూడటం మరియు



ఎటువంటి ఊరేగింపులు నిర్వహించడం నిషిద్ధం. లెక్కింపు కేంద్రాలకు ఒక కిలోమీటరు పరిధిలో కర్రలు, లాఠీలు, మారణాయుధాలు లేదా ఇతర ప్రమాదకర వస్తువులు తీసుకురాకూడదు. బహిరంగ ప్రదేశాల్లో, రహదారులపై షామియానాలు, పందిళ్లు లేదా వేదికలు ఏర్పాటు చేయరాదు. మైకులు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్ మరియు స్పీకర్ల ద్వారా పాటలు, ప్రసంగాలు ప్రసారం చేయడంపై పూర్తి నిషేధం విధించబడింది. మతపరమైన విద్వేషాలను ప్రేరేపించే ప్రసంగాలు, సంజ్ఞలు, చిత్రాలు లేదా ప్లకార్డుల ప్రదర్శనను ఖచ్చితంగా నిషేధించడమైనది. బాణసంచా కాల్చడం మరియు విజయ యాత్రలు నిర్వహించడం అనుమతించబడదు.

**మినహాయింపులు:**
ఓట్ల లెక్కింపు విధుల్లో ఉన్న ప్రభుత్వ అధికారులకు మరియు సిబ్బందికి మాత్రమే ఈ ఉత్తర్వుల నుండి మినహాయింపు ఉంటుంది.

**అమలు కాలం:**
ఈ నిబంధనలు 13-02-2026 ఉదయం 06:00 గంటల నుండి ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు అమలులో ఉంటాయి.ఈ నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.శాంతియుత వాతావరణంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ముగిసేలా ప్రజలందరూ సహకరించాలని కోరడమైనది.

# కీ శే. బండి చిన్న నర్సయ్య జ్ఞాపకార్థంగా విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ



మేకార్తి దినపత్రిక
సిద్దిపేట రూరల్ మండలం రావురుకుల జెడ్పీ హెచ్ ఎస్ పాఠశాలలో గ్రామానికి చెందిన డాక్టర్ బండి శ్రీకాంత్ తన తండ్రి జ్ఞాపకార్థం గా విద్యార్థులకు పరీక్ష సామగ్రి ని పంపిణీ చేశారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బట్టు తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించారని చెప్పారు.పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు , గ్రామానికి పేరు తీసుకురావాలని కోరారు ప్రతి సంవత్సరం పరీక్ష సామగ్రి ని అందించడమే కాకుండా గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్న బండి శ్రీకాంత్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బండి గోదావరి, సాగర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కవిత భర్త రవీందర్ , కొమ్ము రవీందర్, బండి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# బోథ్ శివభక్త మార్కండేయ ఆలయ పునర్నిర్మాణానికి రూ.34 లక్షలు మంజూరు

మేకార్తి దినపత్రిక
బోథ్ పట్టణంలోని శివభక్త మార్కండేయ ఆలయ పునర్నిర్మాణానికి ప్రభుత్వం రూ.34 లక్షల నిధులను మంజూరు చేసింది. ఈ మంజూరు పత్రాలను మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల్ చారి గారు, బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ గారి చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు



ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ, ఆలయ అభివృద్ధికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులతో ఆలయ పునర్నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొడ్డు గంగా రెడ్డి, బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, బోథ్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అన్నపూర్ణ మహేందర్,మాజీ ఎంపీటీసీ చాట్ల ఉమేష్,మాజీ సర్పంచ్ నరింహ దాస్,ఉప సర్పంచ్ పుండ్రు విజయలక్ష్మి రాజా రెడ్డి, వార్డు సభ్యులు బిట్లింగు గిరీష్, కట్కూరి సాయి,దొర భవాని రమేష్,ఆత్మ డైరెక్టర్ రహిమొద్దీన్,నాయకులు మొహమ్మద్,బొజ్జ సాయన్న, బారె నాగేందర్,యువ నాయకులు అచ్యుతానంద రెడ్డి, యండి సద్దాం ,మౌలానా, రామ్ లక్కన్, మరియు పద్మశాలి సంఘం కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# కేటీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఖండిస్తున్నాం

**- కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్**

మేకార్తి దినపత్రిక
రాజన్న సిరిసిల్ల ముస్తాబాద్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించిన కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మేంగన్ మనోహర్, బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు



శీలం స్వామి, బిఆర్ఎస్ నాయకులు, ఈ సందర్భంగా వారు మా మాట్లాడుతూ,ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కేటీఆర్ పై అహంకారపూరితంగా అనుచిత వ్యాఖ్యలు చేయడానికి తీవ్రంగాఖండిస్తున్నామన్నారు .వెంటనే కేటీఆర్ కి క్షేమాపణలు చెప్పాలని, తన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసి సాధించుకున్న రాష్ట్రంలో ఐటి మంత్రిగా దేశంలోనే పేరుగాంచిన గొప్ప నాయకుడని, వారిపై అసభ్యంగా మాట్లాడటం సరికాదని అన్నారు.

# రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలను విజయవంతం చేయాలి

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

మేకార్తి దినపత్రిక, ఫిబ్రవరి 12 రాజన్న సిరిసిల్ల వేములవాడ
వేములవాడ పట్టణంలో ఈ నెల 16 నుండి 19 వరకు వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సౌజన్యంతో రాజన్న సిరిసిల్ల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి వాలీబాల్(మెన్ మరియు వుమెన్) పోటీలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిర్వాహకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.



వారు మాట్లాడుతూ క్రీడల పట్ల ప్రతి ఒక్కరు పెంచుకోవాలని, క్రీడలు ఆడడం పట్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసము ఉంటుందని పేర్కొన్నారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో క్రీడలకు పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు.. సీఎం కప్ పేరిట క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు చేన్నమనేని శ్రీ కుమార్, ఉపాధ్యక్షులు కోళ్ల శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి అజ్మీర రాందాస్, ఈసీ నెంబర్ మైలారం తిరుపతి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు..

# మల్లన్న సాగర్ నీటి విడుదల గురించి సమీక్ష .

**- మాజీ మంత్రి హరీష్ రావు. దుబ్బాక యం ఎల్ ఏ. కె పి ఆర్.**

మేకార్తి దినపత్రిక
సిద్దిపేట రంగనాయకి సాగర్ ఇరిగేషన్ కార్యాలయం లో మాజీ మంత్రి హరీష్ రావు . దుబ్బాక యం ఎల్ ఏ. కొత్తప్రభకర్ రెడ్డి. లు మల్లన్న సాగర్ నీటి విడుదల పై ఇరిగేషన్ అధికారుల తో సమీక్ష నిర్వహించరూ. కూడవెల్లి వాగు ఎండిపోయినందున వేసిన పంటలు నీరు లేక పంటలు ఎండిపోయే ప్రమాదం ఉంది ఎట్టిపరిస్టితి లో నీళ్ళు విడుదల చేయాలని అన్నారు ఇటీవల రైతులు మాజీ మంత్రి హరీష్ రావు. మరియు యం ఎల్ ఏ. కొత్త ప్రభాకర్ రెడ్డి ను కలిసి కోరారు.



# 12న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**- టి యు సి ఐ, ఏ ఐ యు కె ఎస్, ఏఐపీఐకేఎంఎస్ సంఘాల ఆధ్వర్యంలో గోడ ప్రతులు ఆవిష్కరణ**

మేకార్తి దినపత్రిక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం ఈ నెల 12న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని దేశవ్యాప్తంగా అన్ని రంగాలలో పనిచేస్తున్న సంఘటిత, అసంఘటిత, ప్రైవేటు, ఔట్సోర్సింగ్, క్యాజువల్ కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కార్మికులకు, ప్రజలకు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా, అఖిలభారత ఐక్య రైతు సంఘం, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం దమ్మపేట మండల కమిటీలు పిలుపునిస్తున్నాయని ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని దమ్మపేట సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో గోడ ప్రతులను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా టి యు సి ఐ పాల్వంచ ఏరియా కమిటీ నాయకులు కేసరి వెంకటేష్, ఏఐయుకేఎస్ మండల కార్యదర్శి పండూరి వీరబాబు, ఏఐపీకేఎంఎస్ పాల్వంచ డివిజన్ అధ్యక్షులు కురసం ముత్యాలరావు మాట్లాడుతూ వందల ఏండ్లుగా కొట్లాడి సాధించిన కార్మిక చట్టాలను కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం రద్దు చేసి వాటిస్థానంలో 4 లేబర్ కోడ్లను తేవడాన్ని కార్మిక లోకం తీవ్రంగా వ్యతిరేకించాలని, రైతాంగానికి



నష్టదాయకమైనటువంటి మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పాలని ఉద్దేశంతో తీసుకొచ్చిన ఈ చట్టాలకు వ్యతిరేకంగా సంవత్సరాల తరబడి రైతాంగం పోరాడిందని ఈ పోరాట ఫలితంగా రైతాంగానికి క్షమాపణ చెపుతూ ఈ చట్టాలను రద్దు చేసుకుంటామని రాతపూర్వకంగా రాసిచ్చిన హామీలను నెరవేర్చకుండా వివిధ రూపాలలో మరలా చట్టాలను అమలు చేయటం కోసం సామ్రాజ్యవాద అమెరికాతో లోబడి స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను చేస్తుందని దానిలో భాగంగానే రైతాంగానికి నష్టకరమైన నూతన విత్తన చట్టం పేరుతో కార్పొరేట్ కంపెనీలకు వ్యవసాయ రంగాన్ని అప్పచెప్పుతుందని ఈ చట్టం వెంటనే రద్దు చేయాలని విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని వారు డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12న జరుగుతున్న సార్వత్రిక సమ్మెను కార్మికులు, కర్షకులు, ప్రజలు, మేధావులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మిక సంఘాలకు సమ్మె చేసే హక్కు సంఘం పెట్టుకునే హక్కు పి.ఎఫ్.ఇ.పి.ఎఫ్ హక్కులు కాలరాసివేయబడ్డాయి. కార్మికుల సంక్షేమానికి ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డులు సైతం నేడు కనుమరుగయ్యే పరిస్థితికి ఈ 4 లేబర్ కోడ్లు నెట్టి వేస్తున్నాయి. సంక్షేమ బోర్డులలోని నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దారి మళ్లిస్తున్నాయి. ప్రైవేటు, కార్పొరేటు కంపెనీలతో కుమ్మక్కయి నిధులు కాజేస్తున్నాయి. కార్మికులకు చెందాల్సిన నిధులను దుర్వినియోగం చేస్తున్నాయి. పనికి ఉపాధి హామీ, పనిగంటల నియంత్రణ, హెల్త్ సెక్యూరిటీ, గ్రాట్యూటీ, బోనస్ ఇవేవీ లేకుండా రద్దు చేయబడుతున్నాయి. కార్మికులు మధ్యయుగాల నాటి కట్టు బానిసలుగా మారబోతున్నారు. అంతేగాకుండా దేశానికి అన్నంపెట్టే రైతాంగాన్ని బలిపీఠం ఎక్కించింది కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేందుకు, కార్పోరేట్లను సంతోషపెట్టేందుకు రైతు వ్యతిరేక 3 నల్ల చట్టాలను ముందుకు తెచ్చిందని స్వదేశీ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు భూమిని కారు చౌకగా దారాదత్తంగా ఇవ్వడాన్ని వ్యతిరేకించండి. అభివృద్ధి పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న పి.పి.పి విధానాలను వ్యతిరేకించండి. కనీస వేతనం 30 వేల రూపాయలు ఇవ్వాలి. సమాన పనికి సమాన వేతనాన్ని ఇవ్వాలి. అన్ని రంగాలలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి. అమెరికాతో కుదుర్చుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలి. సబ్కి బీమా సఖి రక్ష బిల్లును రద్దు చేయాలి. ఆదివాసీ ప్రాంతాల్లో రాజ్యాంగం ఇచ్చిన 5, 6 వ షెడ్యూలను అమలు చేయాలి ట్రంప్ దురాక్రమణ విధానాలను, దాడులను వ్యతిరేకించండి. మోదీ బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు విధానాలను ప్రతిఘటించండి. ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులన్నింటినీ అమలు చేయాలని తక్షణమే 4 లేబర్ కోడ్లను, రైతు వ్యతిరేక 3 నల్ల చట్టాలను రద్దు చేయాలనీ, విబిజి రామిని వెనక్కి తీసుకోవాలి. నూతన జాతీయ విత్తన చట్టానీ రద్దు చేయాలి. విద్యుత్ (సవరణ) బిల్లు 2025నూ రద్దు చేయాలి. ఇన్సూరెన్స్ రంగంలో 100 శాతం ఎఫ్ ఐని రద్దు చేయాలి. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి. ప్రైవేటు, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, క్యాజువల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి. స్కీవర్కర్లను కార్మికులుగా గుర్తించి వారికి అన్ని రకాల వసతులను కల్పించాలి. ఎం.వి.యాక్టు-2019 సవరించాలని కార్మికులు కదం తొక్కి సమ్మెను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తామ రాముడు, కుంజ కాంతారావు, సున్నం జగన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శెట్టిపల్లి సత్తిరెడ్డి**

మేకార్తి దినపత్రిక

ఫిబ్రవరి 12 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కొమరవెల్లి మండలంలోని అయినాపూర్ పోసాని పెల్లి రామ్ సాగర్ కొమురవెల్లి గ్రామాలలో కరపత్రాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు ఎన్ ఇ పి 2020 చట్టాన్ని రద్దు చేయాలని పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని ఐసిడిఎస్ ను రక్షించాలని అంగన్వాడి టీచర్స్ హెల్పర్ల ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఇతర సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆశ వర్కర్లకు రూ.1800/- ల ఫిక్స్ వేతనం ఇతర సమస్యలు పరిష్కరించే విధంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నిధులు పెంచాలి ఆశా లకు కేంద్ర ప్రభుత్వం పెంచిన 1500 ల పారితోషకాల ను వెంటనే అమలు చేయాలని 2021 జులై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్సి ఏరియర్స్ వెంటనే చెల్లించాలని పల్స్ పోలియో పెండింగ్ బిల్లును చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కారోబార్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని అన్నారు. విద్యుత్ సవరణ, వి బి జి రాంజీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసి లో విదేశీ పెట్టుబడి



అనుమతించడం లాంటి కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక ప్రమాదకర విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ,రాష్ట్ర కార్మిక సంఘాలు, అఖిలభారత ఫెడరేషన్ల పిలుపుమేరకు 2026 ఫిబ్రవరి 12 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాయిలు, కిషన్, రోడ్డ నరసింహులు, అరుణ, మంజుల, పుష్ప, కల,బాలవ్వ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ జాతీయ అవార్డుల కార్యక్రమంలో సేవా పురస్కారం అందుకున్న పి.నాగులు ..

మేకార్తి దినపత్రిక



హైదరాబాద్ నగరం రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మాగాంధీ జాతీయ అవార్డు కార్యక్రమంలో సంఘ సేవకులు, వికలాంగుల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ పి.నాగులు కి వారు వికలాంగుల సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తున్న సందర్భంగా వారి విశిష్ట సేవలను గుర్తించి వారికి సేవా పురస్కారం ను సినీ గాయకుడు నల్గొండ గద్దర్ నరసన్న చేతుల మీదుగా అవార్డు, ప్రశంసా పత్రం లను అందజేశారు .ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, సినీ నటులు పసునూరి శ్రీనివాస్, పటాన్ చెరు పద్మశాలి సంఘం జనరల్ సెక్రటరీ, టి ఆర్ పి ఎస్ సంగారెడ్డి జాయింట్ సెక్రటరీ వై.వి రమణ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జెఎన్‌టియుహెచ్ లో ఎంట్రప్రెన్యూర్‌షిప్ కెరీర్ అవగాహన కార్యక్రమం



మేకార్తి దినపత్రిక

జేఎన్టీయూహెచ్ డైరెక్టరేట్ ఆఫ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్, ఇన్నోవేషన్ ఌ స్టార్టప్స్ ఆధ్వర్యంలో "ఎంట్రప్రెన్యూర్‌షిప్ కెరీర్ డెవలప్‌మెంట్ అవగాహన కార్యక్రమం" బుధవారం గోల్డెన్ జూబ్లీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. మధ్యాహ్నం 3 నుండి 5 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమానికి ఎన్‌టియుహెచ్ విద్యార్థులు, యువ ప్రొఫెషనల్స్, స్టార్టప్ ఆసక్తిగలవారు మొత్తం 200 మంది వరకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ప్రముఖ చిన్న మరియు మధ్య తరహా వ్యాపారాలు ప్రొఫెషనల్స్ శిక్షణ అందించిన ఈ కార్యక్రమంలో కెరీర్ అభివృద్ధి మార్గాలు, ఎంట్రప్రెన్యూర్‌షిప్ పునాదులు, స్టార్టప్ ఆర్థిక అంశాలు, వ్యాపార ఆలోచనలను అమలులోకి తీసుకురావడం, చిన్న మరియు మధ్య తరహా వ్యాపారాలు ఎంట్రప్రెన్యూర్లు ఎదుర్కొనే సవాళ్లు, అవకాశాలు మరియు వాటి పరిష్కారాలపై నిపుణులు విలువైన సూచనలు అందించారు.

**కార్యక్రమంలో భాగంగా:**

"కెరీర్ అభివృద్ధి " పై పి. సుధాకర్ విశ్లేషణాత్మక సెషన్ నిర్వహించారు.
"భవనం బ్యాంకింగ్ చేయదగినది వ్యాపారాలు" పై ఎం.డి. సందీప్ వ్యాపారాలు ఆర్థికంగా బలోపేతం కావడానికి అవసరమైన కీలక అంశాలను వివరించారు.
అనంతరం "ఎంటర్‌ప్రెన్యూర్ అవకాశాలు : తెలంగాణ దృక్కోణాలు " అనే అంశంపై ప్యానెల్ చర్చ జరిగింది.మోడరేటర్: ఎం.డి. సందీప్ ప్యానెలిస్టులు: పి. సుధాకర్, ప్రభుదీప్ కుమార్ ఈ సందర్భంగా జేఎన్టీయూహెచ్ ఉపకులపతి ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి, రెక్టర్ ప్రొఫెసర్ కె. విజయ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వర రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వెంకట నరసింహా రెడ్డి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు ప్రొఫెసర్ ఆర్. శ్రీదేవి, డైరెక్టర్ - డైరెక్టరేట్ ఆఫ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్, ఇన్నోవేషన్ ఌ స్టార్టప్స్ ను వారు ప్రత్యేకంగా ప్రశంసించారు.

## డ్రైనేజీ పైప్ లైన్ పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

మేకార్తి దినపత్రిక



హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని వెస్టర్న్ హిల్స్ సొసైటీ అడ్డగుట్ట కాలనీ రోడ్ నెంబర్ 11 లో నూతనంగా నిర్మిస్తున్న సెవరేజ్ పైప్ లైన్ పనులను జలమండలి, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో, కాలనీ వాసులతో కలసి పరిశీలించిన తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు పాత సెవరేజ్ పైప్ లైన్ స్థానంలో నూతనంగా 300 డైయా పైప్ లైన్, మ్యాన్ హోల్స్ నిర్మాణం చేపట్టామని చెప్పడం జరిగింది, అలానే ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని నార్నె శ్రీనివాసరావు చెప్పడం జరిగినది, అలానే అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి సూపర్వైజర్ నరేంద్ర, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## డీకోన్ మోడ్యులర్ ఫ్యాక్టరీ ఇంటీరియర్ డిజైన్ స్టూడియో ప్రారంభం..

**- ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..**

మేకార్తి దినపత్రిక



శేరిలింగంపల్లి డివిజన్ లో గల నార్నె ఈస్టేట్స్ మెయిన్ రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన డీకోన్ మోడ్యులర్ ఫ్యాక్టరీ ఇంటీరియర్ డిజైన్ స్టూడియోను బుధవారం రోజున రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన కార్పొరేటర్ ఈసందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అలాగే మరికొందరికి ఉపాధి కల్పించాలని, స్వయం ఉపాధి ద్వారా దేశాభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా పది మంది యువతకు ఉపాధి కల్పించినందుకు డీకోన్ మోడ్యులర్ ఫ్యాక్టరీ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రోషిని, అనూప్ మీశ్రా, కయితీ కొండల్ రావు, సీనియర్ నేత చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## నాగారం స్మశాన వాటిలో బోరుకు మరుమతులు



మేకార్తి దినపత్రిక

నాగారంలోని స్మశాన వాటికలో గత 15 రోజులుగా బోరు కాలిపోవడంతో చనిపోయిన పార్థీవ దేహేనీ వెంట వచ్చిన ప్రజలకు కడుక్కోవడానికి నీరు లేక నానా అవస్థలను పట్టించుకునే నాథుడు లేకపోవడంతో వారి అవస్థలు.. నాగారం స్మశాన వాటికలో రోజుకు రెండు నుంచి మూడు చావులు జరుగుతున్నాయి. మూడోద్దులు దినాలు నిత్యం జరుగుతుంటాయి. కానీ జిహెచ్ఎంసి అధికారులు కూడా పట్టించుకోకపోవడంతో నాగారం బిజెపి మాజీ చైర్మన్ చంద్రారెడ్డి దృష్టికి రావడంతో వెంటనే స్పందించి మానవతా దృక్పథంతో బోరు కాలిపోవడంతో వెంటనే నాగారం బిజెపి నాయకులతో కలిసి బోరు బాగు చేయించడం కోసం సుమారు రూ. 20వేల రూపాయలు ఖర్చు తో నీటి సమస్యకు పరిష్కారం చేశారు. ఈ కార్యక్రమంలో నక్క కిషోర్ గౌడ్, రాజు గౌడ్, ముద్రగణం శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com